


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 02-12-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 64 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## ఓటీఎస్‌పై దుష్ప్రచారాన్ని సీరియస్‌గా తీసుకోండి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



తాడేపల్లి (విజయభాను న్యూస్) : జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం(వన్ టైం సెటిల్‌మెంట్)పై దుష్ప్రచారాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సీఎం జగన్ మాట్లాడుతూ.. లబ్ధిదారుల్లో అవగాహన కల్పించాలని అధికారు లను ఆదేశించారు. ఓటీఎస్‌పై దుష్ప్రచారానికి సంబంధించి కఠినంగా ఉండాలని చెప్పారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. ఓటీఎస్ పథకం ద్వారా లక్షలమంది పేదలకు లబ్ధి చేకూరుతోందని, చట్టపరంగా హక్కులు దాఖలు పడతాయని తెలిపారు. మేలు చేస్తున్న పథకం పట్ల దురుద్దేశ పూర్వకంగా చేస్తున్న ప్రచారంపై చర్యలు తీసుకోవాల న్నారు. లబ్ధిదారుల్లో సందేహాలు, అనుమానాలు ఉంటే అధికారులు ఒకటికి రెండుసార్లు అవగాహన కల్పించాలని సీఎం జగన్ సూచించారు. పథకం ద్వారా వచ్చే లబ్ధిని, రిజిస్టర్ పత్రాల ద్వారా లబ్ధిదారులకు మాఫీ అవుతున్న అసలు, వడ్డీ వివరాలను కూడా చూపించాలని సీఎం జగన్ పేర్కొన్నారు.

## ఏపీఎస్‌ఆర్టీసీ కీలక నిర్ణయం

అమరావతి (విజయభాను న్యూస్) : క్రిస్మస్, సంక్రాంతి పండగల దృష్ట్యా దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం ఏపీఎస్‌ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌కు గడువును పొడిగించింది. దూర ప్రాంతాలకు వెళ్లే అన్ని బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ గడువును పొడిగించింది.

ప్రస్తుతం 30 రోజుల ముందు మాత్రమే ముందస్తు రిజర్వేషన్ చేసుకొనేందుకు అవకాశం ఉంది. రేపటి నుంచి ఈ గడువును 60 రోజులకు పొడిగిస్తూ ఏపీఎస్‌ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వెళ్లే బస్సుల్లో, రాష్ట్రంలోని పలు ప్రాంతాల మధ్య తిరిగే అన్ని దూరప్రాంత బస్సుల్లో ఈ విధానం అమల్లోకి వస్తుందని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు.

## మీ ఆలోచన, మీ ఆచరణే మీ హద్దు

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఆలోచన, ఆచరణా యువత కోసమే..

### రాష్ట్రాల నైపుణ్య పోటీల ప్రారంభోత్సవంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దక్షిణ భారత రాష్ట్రాల నైపుణ్య పోటీల ప్రారంభోత్సవంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఆలోచన, ఆచరణా యువత కోసమే.. యువతలాగే గట్టిగా ప్రయత్నిస్తే ఆకాశమేమీ హద్దు కాదు. సముద్రమేం పెద్ద లోతూ కాదు. జీవితంలో ఎన్ని కష్టాలొచ్చినా ...కన్నీళ్ల సుడిగుండంగా మారినా..మంచైనా.. చెడైనా వెనుతిరిగి చూడవద్దు. ఎక్కడా ఆగిపోవద్దు. మీ ఆలోచన, మీ ఆచరణే మీ హద్దు అంటూ యువతలో స్ఫూర్తి నింపిన మంత్రి గౌతమ్ రెడ్డి. మార్చ్ ఫాస్ట్ ద్వారా నేనూ స్ఫూర్తి పొందాను యువత మార్చ్ ఫాస్ట్ తో స్ఫూర్తి పొంది అప్పటికప్పుడు ఇంగ్లీష్ లో కవిత వినిపించిన మంత్రి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు,కేరళ నుంచి వచ్చిన యువతీయువకులందరికీ అభినందనలు

తరువాయి 2లో..

## వరద సాయంగా 895 కోట్లు ముందే ఇచ్చాం

### రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

న్యూఢిల్లీ, (విజయభాను న్యూస్) : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వలన సంభవించిన పంట, ఆస్తి నష్టానికి సంబంధించి 895 కోట్ల రూపాయలను రాష్ట్ర విపత్తుల ప్రతిస్పందన (ఎస్‌డీఆర్‌ఎఫ్) నిధికి కేంద్ర ప్రభుత్వ వాటాగా ముందస్తుగానే విడదల చేసినట్లు హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ బుధవారం రాజ్యసభలో వెల్లడించారు. వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ గత నవంబర్‌లో సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా పెద్ద ఎత్తున పంట, ఆస్తి నష్టం జరిగినట్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలిపినట్లు చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు సంభవించినపుడు

తరువాయి 2లో..



## పట్టణాల్లో రూ.15 లక్షల ఇంటిని రూ.25వేలకే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు

అమరావతి (విజయభాను న్యూస్) : వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకం (ఓటీఎస్) విషయంలో బలవంతం ఏమీ లేదని ఏపీ పురపాలకశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించామన్న బొత్స.. బలవంతం చేయమని ఎవరికీ చెప్పలేదన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తప్పుడు సర్క్యూలర్ జారీ చేసిన సంతబొమ్మాళి సచివాలయ కార్యదర్శిని సస్పెండ్ చేశామన్నారు. ఓటీఎస్ ద్వారా ఇళ్లపై సంపూర్ణ గృహ హక్కు కల్పిస్తామని సీఎం పాదయాత్రలో హామీ ఇచ్చినట్టు మంత్రి గుర్తు చేశారు. ఆ హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంటోందన్నారు.

"వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మంచి కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ప్రణాళిక ప్రకారమే తెదేపా ఈ పథకంపై తప్పుడు ప్రచారం చేస్తోంది. రాష్ట్రంలో 55 లక్షల మంది పేదలు ఇళ్లు కట్టుకున్నారు. ఓటీఎస్ అనేది బలవంతపు పథకం



కాదు. నిర్ణీత రుసుం చెల్లిస్తే ఇళ్లకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తాం. పట్టణాల్లో రూ.15 లక్షల విలువైన ఇంటిని రూ.25వేలకే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. తెదేపా అధికారంలోకి వస్తే ఉచిత రిజిస్ట్రేషన్ అనేది తప్పుడు ప్రచారం. నిర్ణీత

తరువాయి 2లో..

## వేరియంట్ వైరస్ వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :: కోవిడ్-19 3rd వేవ్ కొత్త వేరియంట్ వైరస్ ముప్పు హెచ్చరికల నేపద్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో పోలీస్, జి.వి.ఎం .సి, వైద్యాధికారులు, జిల్లా నోడల్ అధికారులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల ననుసరించి జిల్లాలో కోవిడ్-19 వేరియంట్ వైరస్ వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. కోవిడ్ ప్రొటోకాల్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. హోం ఐసోలేషన్ కిట్స్ జిల్లాకు త్వరలో రానున్నాయన్నారు. ఇప్పటికి 74 ఆసుపత్రులను 7500 బెడ్స్ తో సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. అవసరం మేరకు ఇంకా పెంచడం జరుగుతుందన్నారు. వెంటిలేటర్లు, కాన్సంట్రేటర్లు , డి.టైపు సిలిండర్లు, లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంకులు సక్రమంగా పని చేస్తున్నది లేనిది చెక్ చేయాలన్నారు.

అదే విదంగా జనరేటర్లు, అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. వీటన్నింటికి సంబంధించి ఒక ప్రత్యేక ప్రొఫార్మను

తరువాయి 2లో..

## విజ్ఞాన్ సంస్థల అధినేత రత్తయ్యను కలసిన ఎమ్మెల్సీ వంశీ కృష్ణ శ్రీనివాస్



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : విజ్ఞాన్ సంస్థల అధినేత , ప్రముఖ పారిశ్రామిక వేత్త రత్తయ్య ని ఎమ్మెల్సీ, వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ తమ నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి, శాలువా వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ కు రత్తయ్య శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త సురేష్ , వాసు పాల్గొన్నారు..

## తిరుమల వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేదు : ఈవో జవహర్‌రెడ్డి

తిరుమల (విజయభాను న్యూస్) : తిరుపతి- తిరుమల మధ్య ప్రయాణించేందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేదని తితిదే ఈవో జవహర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం తెల్లవారుజామున 5.45 గంటల సమయంలో రెండో ఘాట్‌రోడ్‌లో 13వ కి.మీ వద్ద, 15వ కి.మీ వద్ద కొండచరియలు విరిగిపడి రక్షణ గోడలు, రోడ్లు ధ్వంసమయ్యాయని.. వీటి పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సాయంత్రం లోపు బండరాళ్ల, మట్టిని పూర్తిగా తొలగిస్తామని ఈవో తెలిపారు. మొదటి ఘాట్ రోడ్‌లో వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయని, సాయంత్రం 4గంటల వరకు తిరుపతి నుంచి తిరుమలకు 2,300 వాహనాలు, తిరుమల నుంచి తిరుపతికి 2వేల

తరువాయి 2లో..



# 'వైయస్ఆర్ పశు సంజీవని' ద్వారా నిపుణులచే నాణ్యమైన పశువైద్యం



శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో పశుపోషణ లాభదాయకంగా ఉండి, పశుపోషకులకు ఆర్థిక పరిపుష్టి కలగాలంటే పశు యాజమాన్యం, ఆరోగ్య సంరక్షణ నిష్ణాతులైన పశు వైద్యులచే సకాలంలో ఖచ్చితమైన, నాణ్యమైన సేవలు పశుపోషకుల ఇంటి వద్దనే అందించాలని, ఇది సాధ్యం చేయాలనే సదుద్దేశంతో "వై.యస్.ఆర్ పశుసంజీవని" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చెప్పారు. వై.యస్.ఆర్ పశుసంజీవని కార్యక్రమాన్ని పలాసలో బుధవారం మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఉత్తమ పరిశోధనల ఆధారంగా పశువైద్య సేవలను పాడిరైతులకు అందించడం, పశు వైద్య నిపుణుల చికిత్సను సకాలంలో చేరుకోదగిన దూరంలోనే పశువులకు అందుబాటులో ఉంచడం, ప్రతి జిల్లాలో అందుబాటులో ఉన్న నిష్ణాతులైన పశువైద్యుల సేవలను పశు పోషకులందరికీ చేరువయ్యేలా ఏర్పాట్లు చేయడం, పశువైద్యం, పశుపోషణ లో జరిగే పరిశోధనా ఫలితాలను ఎప్పటికప్పుడు పశుపోషకులకు చేరవేసి వారి పరిజ్ఞానాన్ని పెంపొందించడం, పశుపోషకుల ఆర్థిక నష్టాన్ని తగ్గించడం, పశు సంపద యొక్క ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచటం కార్యక్రమం లక్ష్యాలని చెప్పారు. ఇందుకోసం జిల్లాలలోని పశువైద్య శాస్త్రంలో గైనకాలజీ, సర్జరీ, మెడిసిన్ విభాగాల్లో పీజీ మరియు పీ.హెచ్.డి చేసిన పశువైద్యులను గుర్తించి వారిచే డివిజన్ స్థాయిలో పశు వైద్య బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు.ఈ బృందాల ద్వారా గ్రామస్థాయిలో మెగా పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని, ప్రతి బృందానికి అన్ని రకాల మందులు, సర్జరీ పరికరాలు, పశు పునరుత్పత్తి సంబంధ వైద్య పరికరాల తో కూడిన "వై.యస్.ఆర్ పశు సంజీవని కిట్"లను అందజేశామని తెలిపారు. వై.యస్.ఆర్ పశుసంజీవని కార్యక్రమాన్ని ప్రతి జిల్లాలోని పశుసంవర్ధక శాఖ యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా తీసుకుని పశుపోషకులకు నాణ్యమైన పశువైద్యాన్ని అందించే ఏర్పాట్లు చేసి, వారి ఆర్థిక అభివృద్ధికి చేయూతను అందించడం ద్వారా గ్రామస్థాయిలో సుస్థిరాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పశుపోషకుల అవసరాలను గుర్తించి రైతు ముంగిటకే నాణ్యమైన పశువైద్యాన్ని అందించేందుకు త్వరలో "340 సంచార పశు వైద్యశాలలను" ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలాస మునిసిపల్ ఛైర్మన్ బల్లా గిరిబాబు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.ఎం.కిషోర్, ఇతర అధికారులు జగన్నాథం, మన్మధరావు, జయరావు తదితరులు పాల్గొన్నారు.

# దళితులు అమ్మ వారి పండక్కి వెళితే కొడతారా?

- కేసు పెడితే వేలి వేస్తారా? - జగనన్నా మీ పాలన లో దళితుల కు రక్షణ లేదా.
- దళితులపై దాడిచేసి సాంఘిక బహిష్కరణకు పాల్పడుతున్న దోషులను వెంటనే అరెస్టు చేయాలి
- వి.ద.సం ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండ్



ఎస్. రాయవరం (విజయభాను న్యూస్) : దార్ల పూడి లో దళితుల పై దాడి చేసి సాంఘిక బహిష్కరణ కు పాల్పడుతున్న దోషులను వెంటనే అరెస్టు చేయాలని వి ద సం ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండు చేశారు.

ఈ రోజు కేసు విచారణ కు దార్ల పూడి వచ్చిన ప్రత్యేక అధికారి అడిషనల్ ఎస్పీ మనీ కంఠ కు కలిసి దోషులను తక్షణమే అరెస్టు చేయాలని వినతి పత్రం అందజేశారు.

అనంతరం గ్రామంలో బాధితుల ను ఉద్దేశించి వెంకట రావు మాట్లాడుతూ ఎస్ రాయవరం మండలం దార్ల పూడి లో గత నెల 25 వ తేదీన అమ్మ వారి పండగ లో దళిత యువకులు డాన్స్ వేశారని గ్రామంలో ఉన్న ఆధిపత్య కులస్థులు దళితుల పై దాడి చేసి కులం పేరుతో దూషిం చార న్నారు. మర్నాడు మళ్లీ దళితులు రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా దళిత వాడ పై మూకుమ్మడిగా కర్రలతో దాడి చేసి ఇళ్లల్లో కి దూరి కొడుతూ బీభత్సం సృష్టించార న్నారు. దీనిపై ఫిర్యాదు చేశారని కక్ష కట్టి డైలీ కాలేజి కి కంపెనీ కి కిరాయి కి వెళ్ళే దళితుల ఆటోలు నిలిపివేశారని రేపటి నుండి గ్రామంలో ఉన్న కూరగాయల లు, నూడుల్స్ షాపు బట్టల కొట్టులో సరుకులు కొంటె జరిమానాలు విడుస్తామనీ ఇప్పటికే అగ్ర కుల పెద్దలు సంకేతాలు ఇచ్చారన్నారు. గ్రామంలో ఇంతటి దుర్మార్గం జరుగుతున్నా దోషులను ఇంకా అరెస్టు చేయక పోవడం దళితుల రక్షణ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం బయట పడిందన్నారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ నాయకులు జి రాంబాబు, మండే సత్యనారాయణ, దళిత సంఘాల ఐక్యవేదిక ఎస్ రాయవరం కార్యదర్శి కలిపే ప్రసాద్, గార శ్రీను, గాదం కాసులు, బాధిత గ్రామ దళిత నాయకులు జాన్, నరసింగరావు, డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం ఫార్మశీ డీన్‌గా ప్రొఫెసర్ రామారావు




సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఫార్మశీ కోర్సుల డీన్‌గా ప్రముఖ ఔషధ శాస్త్ర వేత్త , పంజాబ్ కేంద్ర విశ్వవిద్యాలయం అకడమిక్ ఎఫైర్స్ మాజీ డీన్ ప్రొఫెసర్ పి.రామారావు నియమితులయ్యారు. ఈ మేరకు గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ సమక్షంలో ఇప్పటి వరకు గీతం ఫార్మశీ డీన్‌గా సేవలందించిన ప్రొఫెసర్ ఎస్.గణపతి నుంచి ప్రొఫెసర్ పి.రామారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రఖ్యాత బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుంచి పి.హెచ్.డి అవార్డు అందుకున్న ప్రొఫెసర్ పి.రామారావు చికాగోలోని ఇల్లినాయస్ విశ్వవిద్యాలయంలో రీసెర్చి అసోసియేట్‌గా, హార్వర్డ్ విశ్వవిద్యాలయం మెడికల్ స్కూల్‌లో రీసెర్చి ఫెలోగా పరిశోధనలు కొనసాగించి తిరిగి భారత దేశానికి వచ్చి బెనారస్ విశ్వవిద్యాలయంలో అధ్యాపక వృత్తిని స్వీకరించారు. ప్రముఖ ఔషద పరిశ్రమలతో కలిసి పనిచేశారు. దేశంలోని పలు పరిశోధన ప్రాజెక్టుల నిపుణుల కమిటీలలో ఛైర్మన్‌గా సభ్యుడుగా పలు భాద్యతలు నిర్వహించారు. ఔషధ రంగంలో ప్రొఫెసర్ పి.రామారావు 9 పేటెంట్లను సొంతం చేసుకున్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ ఎడ్యూకేషన్ అండ్ రీసెర్చి (నైపర్) డైరక్టర్‌గా వ్యవహరించారు. పంజాబ్ కేంద్ర విశ్వవిద్యాలయంలో స్వల్పకాల వైస్ ఛాన్సలర్‌గా ఉన్నారు. ప్రొఫెసర్ పి.రామారావు మార్గదర్శకంలో గీతంలో ఔషధ పరిశోధనలు విస్తృతం కాగలవని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భగా గత 8 సంవత్సరాలుగా గీతం ఫార్మశీ విభాగం డీన్‌గా వ్యవహరించిన ప్రొఫెసర్ గణపతిని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి.వి.రావు, వివిధ కళాశాలల డీన్‌లు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేయాలన్న కేంద్ర ఆలోచన దుర్మార్గపు చర్య



గాజువాక (విజయభాను న్యూస్) : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద బుధవారం జరుగుతున్న రిలే నిరాహార దీక్షను ఉద్దేశించి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి ఆదినారాయణ, ఆర్ రాజేశ్వర రావు మాట్లాడుతూ నేడు కేంద్ర ప్రభుత్వం 17 ప్రభుత్వ రంగ సంస్థలు అమ్ముతామని పార్లమెంటు సాక్షిగా ప్రకటించడాన్ని వారు తీవ్రంగా తప్పు పట్టారు. దేశాభివృద్ధికి స్టీల్ వినియోగం మీదే ఆధారపడి ఉంటుందన్న సంగతి మన అందరికీ తెలుసని వారు వివరించారు. వారు అమ్ముతాం అన్న స్టీల్ పరిశ్రమలు దేశంలో వెనుకబడిన ప్రాంతాలలో స్థాపించడం ద్వారా ఆ ప్రాంతాల అభివృద్ధి తో పాటు దేశం ఆర్థికంగా నిలదొక్కుకున్నదని వారు అన్నారు. ఇవి ఒక్కొక్కటి వేరు వేరు ప్రాధాన్యత కలిగిన స్టీల్ ఉత్పత్తి చేస్తున్నాయని, నగర్ నార్ స్టీల్ ప్లాంట్ కి ఒక ప్రత్యేకమైన ఐరన్ ఓర్ గనిని ఎన్ ఎమ్ డి సి కేటాయించిందని దీనిలో కొన్ని వేల సంవత్సరములు ఇనుప ఖనిజాన్ని వినియోగించవచ్చునని వారు వివరించారు. విశాఖ ఉక్కుకు సముద్ర తీర ప్రాంతం కలిగి ఉందని దీని ద్వారా రవాణా ఖర్చులు తగ్గుతాయని వారన్నారు. ఇటువంటి వాటిని కాపాడుకోవడం కోసం జరుగుతున్న మహొ ద్యమమే విశాఖ ఉక్కు రక్షణ అని వారన్నారు. దీనిలో భాగ స్వామ్యం కావడం మన అందరి కర్తవ్యంగా భావించాలని వారు పిలుపునిచ్చారు.దీక్షా శిబిరంలో సీఎంమ్, సీఎంఇ, ఇటీఎల్, టెలీకామ్,టౌన్ అడ్మిన్ ,ఎల్ యు బి,హెచ్ వై డి ప్రతినిధులు కె. సత్యనారాయణ, రామమ్మోహన్, బి చిన వెంకటేశ్వర్లు, సోమేశ్వర రావు, ఎస్‌వి చిన్న నాయుడు, గణపతి రావు, రవిచంద్ర, పి. కోటేశ్వరరావు, వై శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఓఎస్ విలేజ్ కుటుంబ బలోపిత కార్యక్రమం ఆధ్వర్యంలో అవగాహనా

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవము సందర్భంగా ఎస్ ఓ ఎస్ విలేజ్ కుటుంబ బలోపిత కార్యక్రమం ఆధ్వర్యంలో స్థానిక తోట వీధి తూఫాన్ భవనం నుండి పెద్ద బజార్ గంట స్తభం వరకు ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ ప్రస్తుతం తగ్గు ముఖం పడుతుందని ప్రతీ ఒక్కరు దీనిపై అవగాహనా ఇంకా పెంచు కోవాలని ఎయిడ్స్ రోగులను చిన్న చూపు సాంఘిక బహిష్కరణ చేయరాదని ఎస్ ఓ ఎస్ డైరెక్టర్ కె రవీంద్ర కుమార్ అన్నారు. అలాగే అసమానత ఎయిడ్స్ ను మహమ్మారిని అంతం చేయాలని ప్రతీ ఒక్కరూ ప్రయత్నం చేయాలని కో రారు.ఈ కార్యక్రమం లో. ప్రోగ్రాం ఇన్ ఛార్జ్ కె. దుర్గరాజు, వి సత్యనారాయణ , తధీతరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి మీద అవగాహన




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఎయిడ్స్ డే సందర్భంగా అనీల్ నీరు కొండ డెంటల్ కాలేజ్ వారిచే ఎయిడ్స్ వ్యాధి మీద అవగాహన కల్పించేందుకు భీమిలి గంట స్తభం వద్ద ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్వంత్ , డాక్టర్ కిన్నెరేష్ , డాక్టర్ కె శ్రీనివాసరావు, పి .ఆర్. ఓ.ఎన్. శ్రీనివాసరావు తదతరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## వరద సాయంగా 895 కోట్లు ముందే ఇచ్చాం

బాధితులకు తక్షణ సాయం, పునరావాసం కల్పించేందుకు ఎస్డీఆర్ఎఫ్ నుంచి నిధులను వినియోగించేందుకు వీలుగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు 1,192.80 కోట్ల రూపాయలను కేంద్రంకేటాయించింది. ఈ మొత్తంలో కేంద్ర ప్రభుత్వం వాటా 895.20 కోట్లు (80 శాతం). రాష్ట్ర ప్రభుత్వం వాటా 297.60 కోట్లు (20 శాతం. కేంద్ర ప్రభుత్వ వాటా 895.20 కోట్ల రూపాయలను రెండు వాయిదాల కింద కేంద్ర ప్రభుత్వం ముందస్తుగానే విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు.

2020 అక్టోబర్‌లో కూడా భారీ వర్షాల కారణంగా పంటలు, రోడ్లు, భవనాలు, చెరువులు, విద్యుత్ సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి తెలిపింది. ప్రాథమిక అంచనాల ప్రకారం నష్టం 4,450 కోట్ల వరకు ఉందని కాబట్టి సహాయ, పునఃనిర్మాణం పనుల నిమిత్తం తక్షణ సాయం కింద 1000 కోట్లు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు మంత్రి తెలిపారు. అయితే విపత్తుల నిర్వహణ బాధ్య ప్రాథమికంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంటుంది. విపత్తులు సంభవించినపుడు రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌డీఆర్ఎఫ్ నుంచి నిధులను వినియోగించి సహాయ చర్యలు చేపట్టవలసి ఉంటుంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించి పరిస్థితి తీవ్రతను అంచనా వేసిన అనంతరం అవసరమైతే జాతీయ విపత్తుల ప్రతిస్పందన నిధి (ఎన్‌డీఆర్ఎఫ్) నుంచి అదనపు సహాయం అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ నిధులు కేవలం సహాయ చర్యలకు మాత్రమే వినియోగించాలి తప్ప నష్టపరిహారం చెల్లించడానికి కాదని చెప్పారు. 2020 అక్టోబర్‌లో ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన భారీ వర్షాలు కారణంగా జరిగిన పంట, ఆస్తి నష్టంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి మెమోరాండం కోసం నిరీక్షించకుండా నష్టాన్ని అంచనా వేసేందుకు అక్టోబర్ 23న కేంద్ర బృందాన్ని ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. కేంద్ర బృందం 2020 నవంబర్ 9-11 తేదీల మధ్య రాష్ట్రంలో పర్యటించి నివేదికను సమర్పించింది. కేంద్ర బృందం నివేదిక, హై లెవెల్ కమిటీ ఆమోదం అనంతరం ఎస్‌డీఆర్ఎఫ్‌కు 233 కోట్ల రూపాయలను విడదల చేయడం జరిగింది. తదుపరి 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు 2020-21లో ఎస్‌డీఆర్ఎఫ్‌కు 1,491 కోట్లు కేటాయించగా అందులో కేంద్ర ప్రభుత్వం వాటా కింద 1,119 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు.

## వేరియంట్ వైరస్ వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు

ప్రతి ఆసుపత్రికి పంపించడం జరుగుతుందన్నారు. ఆంధ్రా మెడికల్ కాలేజ్ లో వి.ఆర్ .డి.ఎల్ ల్యాబ్ లో టెస్టులు నిర్వహించడానికి సిద్దంగా ఉండాలన్నారు. 6 ల్యాబ్ లలో ఐ.సి.ఎం .ఆర్ టెస్టులు , నర్సీపట్నం, అనకాపల్లి, పాడేరు లలో ఆర్.టి.పి.సి.ఆర్ టెస్ట్ లకు సంసిద్దతో ఉండాలన్నారు. కంటెన్మెంట్ జోన్ ల ఏర్పాటుకు పోలీసు శాఖ సిద్దంగా ఉండాలన్నారు. జన సాంధ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలు ఆర్.కె.బీచ్, రుషికొండ, సంతలు, రైతు బజార్లు, పర్యాటక ప్రదేశాలు అనంతగిరి, అరకు , కైలాసగిరి తదితర ప్రాంతాలలో ఒక వైపు ఎంట్రీ, ఒక వైపు ఎగ్జిట్ గేట్ లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించి కోవిడ్ నిబంధనలు పాటించాలని ఉల్లంఘించిన వారికి ఫైన్ వేయాలని ఆదేశించారు. దేవాలయాలు, ఫంక్షన్లకు 500 మంది మించకుండా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ప్రతి కూడలి వద్ద కోవిడ్ నిబంధనలపై బ్యానర్లను పెట్టి విస్తృత ప్రచారం చేయాలని ప్రతి గంటకు మైకుల ద్వారా ప్రచారంచేపట్టాలని జి.వి.ఎం .సి కమిషనర్ ను ఆదేశించారు. ఏజెన్సీలో సంతలు, పర్యాటక ప్రాంతాలలో కోవిడ్ అవగాహన కార్యక్రమాలను చేపట్టాల్సిందిగా , తెలుగు, ఒరియా భాషలలో పోస్టర్లను, బ్యానర్లను ఏర్పాటు చేయాలని ఐ.టి.డి.ఎ., పి.ఓ ను ఆదేశించారు. థియేటర్లు, షాపింగ్ మాల్స్ లలో తప్పని సరిగా కోవిడ్ నిబంధనలను పాటించే విదంగా ఆదేశాలు జారీ చేయాలని, ఉల్లంఘించిన యాజమాన్యంపై మొదటి తప్పుకు 10 వేలు, రెండవ సారి ఆ పైన మరల మరల తప్పులు చేస్తే 25వేలు ఫైన్ వేయాలన్నారు. బస్ స్టాండ్, రైల్వేస్టేషన్, ఎయిర్ పోర్టు, పోర్టుట్రస్ట్ లలో 24/7 వైద్య సిబ్బందిని షిఫ్టుల వారిగా ఉంచి ప్రయాణికులకు స్వాబ్ టెస్టులను నిర్వహణకు సిద్దం చేయాలన్నారు. యూరఫ్ దేశాలు దక్షిణాఫ్రికా, హంకాంగ్, బ్రెజల్, సింగపూర్ తదితర దేశాల నుండి ఇటీవల వచ్చిన ప్రయాణికులను గుర్తించి వారికి ఫీవర్ టెస్టులను నిర్వహించాలన్నారు. డిశంబరు 15 నాటికి పూర్తి స్థాయిలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.

ఈ సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా, జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్.పి బి.కృష్ణారావు, జి.వి.ఎం.సి కమిషనర్ లక్ష్మిషా, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.తిరుపతి రావు, ఎ .ఎం .సి ప్రిన్సిపాల్ డా. సుధాకర్, ఇతర వైద్యాధికారులు, జిల్లా అధికారులు తదితరులు హాజరైయ్యారు.

# మీ ఆలోచన, మీ ఆచరణే మీ హద్దు

ఫ్లిప్ కార్ట్, డెల్, జేబీఎమ్, సీఐఐ వంటి ప్రఖ్యాత సంస్థల ద్వారా పరిశ్రమలకు సన్నద్ధం చేసేలా శిక్షణ అంకితభావంతో ఏదైనా చేయండి..విజయం మీదే దక్షిణ భారత రాష్ట్రాల యువతీయుకులు, నైపుణ్య పోటీదారులంతా ఇప్పటికే విజేతలు నైపుణ్యం, అంకితభావం, పోరాటపటిమతో భవిష్యత్ జగజ్జేతలుగా నిలవాలి నైపుణ్య పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన 500 మంది యువతీయువకులు భారతదేశాన్ని నడిపించే స్థాయికి చేరాలి. జిల్లా కలెక్టరు డా.ఎ. మల్లిఖార్జున మాట్లాడుతూ కార్యక్రమం లో పాల్గొన్న యువతకు అభినందనలు తెలిపారు.మనది అత్యధికంగా యువత ఉన్న దేశమని, వారికి విభిన్న రంగాలలో శిక్షణ ఎంతో ముఖ్యమన్నారు. యువతలో స్కిల్ డెవలప్మెంట్ పెంపుకోసం ఒక వేదిక ఏర్పాటు చేసి వారి అభ్యున్నతి కోసం సమయాన్ని వెచ్చిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. యువత అవకాశాల ను అంది పుచ్చుకుని వివిధ రంగాలలో నైపుణ్యాలను పెంచుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. . ఈ కార్యక్రమానికి ఏపీఎస్-ఎస్డీసీ ఛైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున్, ఆంధ్రా యూనివర్శిటీ వైస్ చాన్స లర్ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి, ఏపీఎస్ఎస్డీసీ ఎండీ బంగార రాజు, వర్ల్డ్ స్కిల్స్ ప్రెసిడెంట్ ప్రకాశ్ శర్మ, తదితరులు హాజరయ్యారు.

## పట్టణాల్లో రూ.15 లక్షల ఇంటిని రూ.25వేలకే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు

రుసుం కట్టి ఓటీఎస్ కింద రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ప్రజలు ఎక్కడా ఓటీఎస్‌ను వ్యతిరేకించడం లేదు. ఈ నెల 20వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభిస్తాం. ఓటీఎస్‌తో రిజిస్ట్రేషన్ చేస్తే ఇంటిపై పూర్తి హక్కులు వస్తాయి. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక ఇళ్లు అమ్ముకోవచ్చు. బ్యాంకుల్లో ఇళ్లు తాకట్టు పెట్టి రుణం తీసుకొనే అవకాశం ఉంటుంది" అని బొత్స సత్యనారాయణ వెల్లడించారు.

**ఓటీఎస్‌పై దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు: సీఎం**

జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం ఓటీఎస్‌పై దుష్ప్రచారం చేస్తోన్న వారిపై కఠినంగా ఉండాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. దుష్ప్రచారం చేసే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం కార్యాలయ అధికారులతో సమావేశమైన జగన్ ఈమేరకు ఆదేశాలిచ్చారు. ఓటీఎస్ పథకం ద్వారా లక్షల మంది పేదలకు లబ్ధి జరుగుతుందని, చట్టపరంగా హక్కులు దఖలుపడతాయన్నారు. ఇంతలా మేలు చేస్తున్న ఈ పథకం పట్ల దురుద్దేశ పూర్వకంగా చేస్తున్న ప్రచారంపై చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారుల్లో సందేహాలు, అనుమానాలు ఉంటే అధికారులు ఒకటికి రెండు సార్లు అవగాహన కల్పించాలన్నారు. పథకం ద్వారా వచ్చే లబ్ధిని, రిజిస్టర్ పత్రాల ద్వారా వారికి మాఫీ అవుతున్న అసలు, వడ్డీ వివరాలను కూడా వివరించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## తిరుమల వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేదు

వాహనాలు ప్రయాణించాయని వివరించారు. చెన్నై ఐఐటీ ప్రొపెసర్లు తిరుమల చేరుకుని విరిగిపడిన కొండచరియలను పరిశీలించారని, దిల్లీ ఐఐటీ ప్రొఫెసర్లు గురువారం ఘాట్‌రోడ్డును పరిశీలిస్తారని తెలిపారు. ఐఐటీ నిపుణులు పూర్తిస్థాయిలో పరిశీలించి సమర్పించే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామని ఈవో వివరించారు. ఘాట్‌రోడ్‌లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇంజినీరింగ్, సెక్యూరిటీ, ఫారెస్టు, ఆరోగ్య, తదితర విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఈవో ఆదేశించారు.

## మడుతూరులో పౌరహక్కుల దినోత్సవం

అచ్యుతాపురం : మండలంలో మడుతూరు గ్రామంలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు . ఈ సందర్భంగా చట్టాలపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఈశ్వరరావు , వైసిపి నాయకులు తోట వెంకటేష్ , వి ఆర్ ఒ , వెల్ఫేర్ ఆఫీసర్ గిరిరాజు , సచివాలయ సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు .



**CHANGE OF NAME**

I, DARA RABART KING (Old Name), S/O. DARA PRASAD R/o. D.No.21-9-4, KORLAMPETA, RAJAHMUNDRY URBAN. Change my name from DARA RABART KING(Old Name) to DARA ROBERT KING(New Name) hence forth I am being Called as DARA ROBERT KING for all purpose.

### వాట్సాప్ ద్వారా డీమ్యాట్ ఖాతా తెరిచే అవకాశాన్ని అందిస్తున్న అప్‌స్టాక్స్

విశాఖపట్నం: భారతదేశంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న పెట్టుబడి వేదికలలో ఒకటిగా వెలుగొందుతున్న అప్‌స్టాక్స్, తామిప్పుడు మదుపరులు తొలి పబ్లిక్ ఆఫరింగ్స్ (ఐపీఓ)లో పెట్టుబడులు పెట్టడంతో పాటుగా వాట్సాప్ ద్వారా డీమ్యాట్ ఖాతాలనూ తెరిచే అవకాశం కల్పిస్తున్నట్లు నేడు వెల్లడించింది.అప్‌స్టాక్స్ ఇప్పుడు వాట్సాన్ ద్వారా ఐపీఓ అప్లికేషన్‌లకు పూర్తి స్థాయిలో మద్దతునందిస్తుంది. అదే సమయంలో ఖాతా తెరిచే ప్రక్రియనూ అత్యంత సులభంగా మారుస్తుంది. అక్టోబర్ 2021 నాటికి అప్‌స్టాక్ తమ వినియోగదారుల సంఖ్యను ఒక మిలియన్ పెంచుకోవడంతో పాటుగా ఏడు మిలియన్‌లకు పైగా వినియోగదారులను కలిగి ఉంది.

# సమాజంలో సముచిత స్థానం కల్పించేందుకు ప్రభుత్వం కృషి

## మున్సిపల్ చైర్ పర్సన్ గుడిబండి ఆదిలక్ష్మి చేతుల మీదుగా చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) (విజయభాను న్యూస్) : ఎయిడ్స్ డే దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి ఏ ఆర్ టి కేంద్రంలో డాక్టర్ పల్నాటి విజయ కుమారి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని 50 మంది ఎయిడ్స్ బాధిత చిన్నారులకు పోషకాహార పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇమ్మాను యేలు మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్ డాక్టర్ జీవన్‌రాయ్ వీటిని ఉచితంగా సమకూర్చారు. ఈ కార్యక్రమానికి నర్సీపట్నం మున్సి పల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ఎయిడ్స్ బాధిత చిన్నారులకు సమా జంలో సము చిత స్థానం కల్పించే దుకు ప్రభు త్వం కృషి చేస్తోందని, ఇప్పటికే వీరందరికీ ప్రభుత్వం తరఫున ఉచితంగా మందులు సరఫరా చేస్తున్నారని అన్నారు. వైస్ చైర్మన్ నరసింహ మూర్తి, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ డేవిడ్, నర్సింగ్ సూపర్డెంట్ పద్మావతి, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు క్లస్టర్ లింక్ వర్కర్స్ పి.అంబిక, యమ్.నవ్య, పి.రమ ఐమ్మ, యమ్.రత్నం పాల్గొని ర్యాలీ ని విజయ వంతంగా పూర్తి చేయడం జరిగింది.




యమ్ అప్పల రాజు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై సేవలందించారు. ఈ సందర్భంగా జూనియర్ కాలేజీ లెక్చరర్ శర్మ ఆధ్వ ర్యంలో వచ్చిన విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓ పరిపాలనాధికారి వీరిని ఉద్దేశించి ప్రసంగించారు. ఇదేవిధంగా బలిఘట్టం జడ్పీ హైస్కూల్ లో చెల్డ్ ఫండ్ ఇండియా- లింక్ వర్కింగ్ స్కీమ్ ఆధ్వ ర్యంలో వరల్డ్ ఎయిడ్స్ ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యా యులు అంగన్వాడీ టీచర్స్,

# జగనన్న విద్యాదీవెన పథకం మూడవ విడత మంజూరు



ఎంపీపీ బడుగు రమేష్

కొయ్యూరు (విజయభాను న్యూస్) : జగనన్న విద్యాదీవెన పథకం 2020-21 సంవత్సరాలకు సంబంధించి మూడవ విడత కళాశాల ఫీజు అర్హులైన విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాలకు జమా చేయడం జరిగిందని కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి కంప్యూటర్‌లో ఒక్క బటన్ నొక్కి నగదును జమ చేశారన్నారు. విద్య ప్రతీ పేదవాడి ప్రాథమిక హక్కు, ఆ విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత అని నమ్మి భావితరాల భవితకై ఏ చదువులు చదవాలన్నా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా తల్లిదండ్రుల భారం పడకుండా జగనన్న విద్యాదీవెనతో పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అని అన్నారు. రాష్ట్రంలోని 11.03లక్షల విద్యార్థులకు రూ.683 కోట్ల నిధులు విడుదల చేయడమే కాకుండా ప్రైవేటు యూనివర్శిటీల్లో అడ్మిషన్లు పొందేలా మెడికల్, డెంటల్ కోర్సుల్లో 50 శాతం ఇతర కోర్సుల్లో 35 శాతం సీట్ల భర్తీ నిబంధనతో పేద విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తుందన్నారు.

## తుఫాన్ హెచ్చరికలతో అన్నదాతల్లో అలజడి

మాకవరపాలెం : తుపాన్ హెచ్చరికలతో అన్నదాతల్లో మళ్లీ అలజడి మొదలైంది. సరిగ్గా పంట చేతి కందే సమయాల్లో వాతావరణంలో మార్పులను చూసి కలవరపడుతున్నారు. ఇటీవల ఏర్పడిన వాయుగుండంతో మండలంలో చాలా చోట్ల వరిచేళ్లు నేలకొరిగాయని, వాటిని నిలబెట్టేందుకు అష్టకష్టాలు పడుతున్న తరుణంలో మళ్లీ తుపాన్ సమాచారం తెలియడంతో దేవుడా నీవే దిక్కంటూ వేడుకుంటున్నారు.

# రహదారిభద్రతపై అవగాహన అవసరం : ఎస్ఐ రామకృష్ణ

## - విద్యార్థి దశలో ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలి



పరవాడ (విజయభాను న్యూస్) : విద్యార్థులుకు చదువుతో పాటు ప్రతి ఒక్కరు ట్రాపిక్ నిబంధనలు తెలుసుకోవాలానీ పరవాడ ట్రాఫిక్ ఎస్ ఐ రామకృష్ణ తెలియజేశారు. మంగళవారం అయన పరవాడ మండలం పెదముషిడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులుకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం వలన ప్రమాదాలు ఎక్కువుగా చోటుచేసుకుంటున్నాయనీ అన్నారు. పాదచారులు చరవాణిలో మాట్లడుతూ రోడ్లు దాటేప్పుడు ఎంతో మంది ప్రాణాలు కొల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయనీ అన్నారు.ప్రదాన కూడలిలో రోడ్లు దాటేప్పుడు రెడ్ మరియు గ్రీన్ సిగ్నల్స్ ను గమినించి జీబ్రా లైను మీదే నడవాలానీ తగు సూచనలు చేసారు.ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ దరించాలానీ, ప్రతీ ఒక్క వాహనదారుడు దగ్గర లైసన్స్ తప్పనిసరిగా ఉండాలాని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు

# నర్సి కిరణ్‌కుమార్ కు ఘన సన్మానం



కొయ్యూరు (విజయభాను న్యూస్) : సెంట్రల్ బిఎస్ ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యులుగా నర్సి కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు. నర్సి కిరణ్ వైయస్సార్ పార్టీ యూత్ లీడర్‌గా పార్టీ బలో పేతానికి చేస్తున్న సేవలను గుర్తించి అరకు ఎంపి గొడ్డేటి మాధవి నూతనంగా సెంట్రల్ బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యునిగా నియ మించారు. ఈ సందర్భంగా రాజేంద్రపాలెం గ్రామంలో వైయస్సార్ అభిమాన కార్యకర్తలు, నాయకులు కలిసి నర్సి కిరణ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. తన సేవలను గుర్తించిన ఎంపీ మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిలకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ రానున్న రోజుల్లో పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైసిపి పార్టీ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

# 5లీటర్ల లిక్విడ్ గంజాయి స్వాధీనం




లిక్విడ్ గంజాయి

గొలుగొండ (విజయభాను న్యూస్) : ఐదు లీటర్ల లిక్విడ్ గంజాయిని పట్టుకున్నామని గొలుగొండ ఎస్ఇబి సిఐ రాజారావు తెలిపారు. గొలుగొండ ఎస్ఇబి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొయ్యూరు మండలం రొబ్బసింగి రోడ్డులో చింత పల్లి మండలం బయలుకించంగి గ్రామానికి చెందిన కరక బుజ్జిబాబు వద్ద ఈ గంజాయిని స్వాదీనం చేసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. దీంతో పాటు ఒక సెల్‌ఫోన్, రూ.500 నగదు స్వాదీనం చేసుకున్నామన్నారు.

ఈ దాడుల్లో గొలుగొండ ఎస్ఇబి సిబ్బంది పాల్గొన్నారు.

## బార్క్ నిర్వాసితుల (రావిపాలెం)

# సమస్యలు పరిష్కరించాలి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : బార్క్ కోసం రావిపాలెం రెవిన్యూ పరిధిలో సేకరించే డీ - పట్టా భూములకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని జిల్లా పరిషత్ కో - జడ్పీటిసీ నర్మాల కుమార్ అన్నారు . ఆయన రావిపాలెం గ్రామ నిర్వాసితుల సమస్యలపై ఆర్ డి ఒ సీతారామారావు ను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో గల గ్రామదేవతల గుడికి , స్మశాన వాటికకు , గ్రామ అవసరాల నిమిత్తం స్థలం కేటాయించాలన్నారు. పక్కా గృహాలు కోల్పోయి నిరాశ్రయులను వారికి ఇంటి స్థలంతో పాటు ఆర్ & ఆర్ ప్యాకేజీ ఇప్పించాలన్నారు. అలాగె రావిపాలెం గ్రామం నుండి తమ్మయపేట వరకు రహదారి సౌకర్యం కల్పించాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ఎంపీటీసి పల్లి వెంకటరావు ఉన్నారు.

# ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అమర్‌నాధ్





అనకాపల్లి (విజయభాను న్యూస్) : అనకాపల్లి ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. బుధ వారం బౌలువాడ పంచాయతీ పరిధి దర్జీ నగర్లో తాత్కాలిక సచివాలయం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బౌలువాడ పంచాయతీ మెయిన్ రోడ్డు ను ఆనుకొని ఉన్న ఏడు కాలనీల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామంలో గల సచివాలయానికి వ్యయ ప్రయాసలకోర్చి వెళ్ళనవసరం లేకుండా ఈ ప్రాంతంలోనే తాత్కాలిక సచివాలయం భవనాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్తులు తమ సమస్యల ఈ సచివాలయం వద్ద పరిష్కరించుకోవచ్చని అన్నారు. సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అలాగే బౌలువాడ గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత్త వెంకట శశి స్టోన్ క్రషర్ అధినేత గొట్టిపాటి సుధాకర్ చౌదరి ఎనిమిది లక్షల రూపాయల సొంత నిధులతో ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ముందుకు వచ్చి సహకారం అందించిన సుధాకర్ చౌదరి కి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొర్లె సూరిబాబు, జడ్పిటిసి బి.వి సత్యవతి, జడ్పికోఆప్షన్ నెంబర్ జోసఫ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, గ్రామ సర్పంచ్ మజ్జి లక్ష్మి , ఉప సర్పంచ్ గౌరీ రామకృష్ణ, వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు మజ్జి వెంకట అప్పారావు ,వైసీపీ నాయకులు దాడి కుమార్, బొద్దపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిఎంఎస్ విభాగాధిపతిగా ఆచార్య పి.విశ్వనాధం

## ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగాధిపతిగా ఆచార్య పి.విశ్వనాథం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్‌రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను విశ్వనాథం స్వీకరించారు. అనంతరం బుధవారం ఉదయం ఆయన పదవీ బాధ్యతలను స్వీకరించారు.

ఈ సదర్భంగా ఆచార్య విశ్వనాథం మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించే దిశగా ఏయూ ఎంబిఏ విభాగాన్ని తీర్చిదిద్దడం, ఉపాది అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఆచార్య పి.విశ్వనాథం గతంలో విభాగంలో డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ డిసిఎంఎస్, బిఓఎస్ చైర్మన్‌గా పనిచేశారు. హెచ్ఆర్‌డిసి సంచాలకునిగా, ఆర్ట్స్ కళాశాల చీఫ్ వార్డెన్, అసిస్టెంట్ ప్రిన్సిపాల్‌గా సేవలు అందించారు. ప్రస్తుతం ఫ్యాకల్టీ క్లబ్ అద్యక్షునిగా, బిసిల లైజన్ అధికారిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆచార్య విశ్వనాధంను విభాగ ఆచార్యులు అభినందించారు.



విశ్వనాథంను అభినందిస్తున్న విభాగ ఆచార్యులు

# విజయభాను సంపాదకీయం

## సమరం నుంచి స్వాతంత్ర్యానికి

భారత స్వాతంత్ర్య అమృతోత్సవ సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాం- తొలి శంఖారావం అప్పుడే విన్పించింది. భారత స్వాతంత్ర్యమహోద్యమానికి పదునుపెట్టిన సత్యాగ్రహ సమర శంఖారావాన్ని గాంధీజీ మొదట దక్షిణాఫ్రికాలో వినిపించారు.గాంధీజీ 'సత్యాగ్రహం' పదానికి, ఆ అభేద్య అస్త్రానికి నూటా పదేండ్ల కిందట దక్షిణాఫ్రికాలోనే శ్రీకారం జరుపడం చరిత్రాత్మక విశేషం.

ఈ విశేషాల సంస్మరణ సముచిత రీతిలో ప్రత్యేక సంచికల ప్రచురణతో జరగాలన్న ఆలోచన వచ్చిం ది. అదే సందర్భాన, ఆరేడేండ్ల కిందట, నేను 'సమరం నుంచి స్వాతంత్ర్యానికి' పుస్తకం రాసి ప్రచురించాను. ప్రత్యేక సంచికల ప్రచురణకు సహకారం అర్థిస్తూ అప్పటి జనగామ శాసనసభ్యుడు కాసాని నారాయణ ప్రోత్సాహంతో కొందరు పెద్దల వద్దకు వెళ్లాం. అప్పుడు చాలా కీలకమైన పదవిలో ఉన్న ఒక ఐఏఎస్ ఉన్నతాధికారి 'సారీ, నాకు హైదరాబాద్ గురించి, హైదరాబాద్ స్వాతంత్ర్య పోరాటం గురించి ఏమీ తెలియదు' అన్నాడు. నేను, హైదరాబాద్ సాయుధ పోరాటంలో ఉరిశిక్ష పొందిన మాజీ కామ్రేడ్ నారాయణ ఆశ్చర్యపడ్డాం. ఆ రోజుల్లోనే మరో ఆశ్చర్యకరమైన వార్త ప్రచారంలోకి వచ్చింది. కొంతకాలం జనతా ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా వ్యవహరించిన అటల్ బిహారీ వాజపేయి (తర్వాత మూడు పర్యాయాలు ప్రధానిగా ఆయన ప్రమాణ స్వీకారం జరిపారు) భారత పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ మన ఒక ఐఏఎస్ ఉన్నతాధికారికి స్వామి వివేకానందుని గురించి తెలియదని చెప్పి ఆశ్చర్యం కలిగించారు.

అనేక విజ్ఞాన శాస్త్రాలు, విషయాలు అపార పరిశోధనలతో విస్తరించిన ఈ ఆధునిక యుగంలో ఎవరూ సర్వజ్ఞులు కాలేరు. సర్వజ్ఞత సాధించడానికి వినయపూర్వకంగా ప్రయత్నించినవారు, నిరంతరంగా శ్రమించినవారు కొందరు లేకపోలేదు. స్వాతంత్ర్య ఉద్యమ ప్రముఖ నాయకుడు, స్వతంత్ర భారత ప్రథమ ప్రధాని (పదిహేడేండ్లు ఆయన ప్రధాని:1946-64) జవహర్‌లాల్ నెహ్రూ పదకొండు సంవత్సరాల జైలు జీవితంలో మూడు చారిత్రక ఉద్గ్రంథాలు రచించారు. గ్రంథాలయాలు, రిఫరెన్సు గ్రంథాలు ఏవీ అందుబాటులో లేకుండానే, మౌలానా అబుల్ కలాన్ ఆజాద్, రంజన్ పండిట్ వంటి మహా మేధావుల, విజ్ఞాన ఖనుల పాండిత్య ప్రకర్ష మీద ఆధారపడుతూ ఆయన ఈ మూడు గ్రంథాలు రాసారు. ఈ మూడు ఉద్గ్రంథాలు నెహ్రూ సర్వజ్ఞతకు అక్షర ప్రతీకలు కావడం విశేషం. స్వాతంత్ర్య పోరాటాలతో పాటు అక్షర కృషికి కూడా అంకితమైన గాంధీజీ, విశ్వకవి రవీంధ్రనాథ్ టాగోర్, చక్రవర్తి రాజగోపాలచారి వంటి మహా మేధావుల సహకారం కూడా అప్పుడప్పుడు జవహర్‌లాల్ నెహ్రూకు కారాగారాలలో లభిస్తుండేది.

మొదటి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ రాజర్షిగా ప్రసిద్ధి పొందారు. మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ ప్రపంచ ప్రఖ్యాత తత్త్వవేత్త. ఆయన కూడా సారస్వత రంగంలో జవహర్‌లాల్ నెహ్రూ ఉన్నత స్థానాన్ని ఎప్పుడూ గుర్తించేవాడు. కేంద్ర సాహిత్య అకాడమీ స్థాపన జరిగినప్పుడు మొట్టమొదటి అధ్యక్షుడు జవహర్‌లాల్ అయితే బాగుంటుందని గట్టిగా చెప్పినవాడు సర్వేపల్లి రాధాకృష్ణ. తొమ్మిదవ ప్రధాని పీవీ నరసింహారావు ప్రపంచ ప్రఖ్యాత మేధావి, ఆర్థిక సంస్కర్త. భారత స్వాతంత్ర్య ఉద్యమ సారథి గాంధీజీ, ఆయనకు ప్రేరణ కల్గించిన వివేకానందస్వామి, విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్, స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరులూది ప్రాణం పోసిన బాలగంగాధర తిలక్, గోపాల కృష్ణ గోఖలే, దాదాభాయి నౌరోజీ, సరోజనీనాయుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అరవింద ఘోష్, వల్లభ్‌భాయ్ పటేల్, అంబేద్కర్, మదన్‌మోహన్ మాలవీయ, ఉరిశిక్ష తప్పదని తెలిసిన తర్వాత గూడ జైలు డైరీ రాసి తన విశ్వాసాలను వివరించిన భగత్‌సింగ్ వంటి త్యాగధనులు తరతరాలకు స్మరణీయులు. 1757 నుంచి (అవిభక్త బెంగాల్ ఆక్రమణకు ప్లాసీ యుద్ధం నుంచి) 1946 నావికా తిరుగుబాటు సహా దాదాపు రెండు వందల సంవత్సరాల భారత స్వాతంత్ర్య పోరాటంలో లక్షలాది యోధులు స్వాతంత్ర్య పిపాసతో కావించిన త్యాగాలను స్మరించవలసిన సమయం ఇది. ప్రామాణిక స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను రూపొందించవలసిన తరుణం ఇది. స్వా తంత్ర్య ఉద్యమ చరిత్రను విస్మరించడానికి వీల్లేదు. ఇటీవల అస్సాంలో ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రాచీన అస్సాం చరిత్రలోని ఒక రాజును నిన్న మొన్నటి అస్సాం స్వాతంత్ర్య పోరాట యోధుడిగా ప్రస్తావించారట.



కార్తీకమాస మహోత్సవాన్ని పురస్కరించుకొని మద్రిపాలెం, జాతీయ ప్రధాన రహదారి 5 దరి శ్రీ శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి మరియు శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానం వేదపండితులు మరియు వైస్సార్సీపీ రాష్ట్ర యువజన జాయింట్ సెక్రటరీ నంబాల రాజేష్ ఈ రోజు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు ను సీతమ్మధార స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన పిదప డిసెంబర్ 5 తేదీన జరుగు అన్నసమారాధన కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు.



విశాఖ రూరల్ సబ్బవరం మండలం మద్రిపాలెం గ్రామం నకు చెందిన ఆర్.ఈ.సీ.ఎస్ మాజీ అద్యక్షులు బోజంకి అప్పలనాయుడు ప్రథమవర్ధతి సందర్భంగా బోజంకి అప్పలనాయుడు దంపతుల విగ్రహాలకు ఘన నివాళ్లు అర్పించిన విశాఖపట్నం కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు మరియు అంతకాపల్లి ఎంపిటీసీ చొక్కాకుల గోవింద, దాసరి నాయుడు తదితరులు.

## ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ చైర్పర్సన్ తో భేటీ అయిన కొండా



విశాఖ సిటీ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ చైర్పర్సన్ వంకా రవీందర్ తో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు గ్రేటర్ విశాఖ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ నోవోటెల్ హోటల్ లో బుధవారం నాడు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈ చైర్మన్ వంకా రవీంద్ర ని కొండా రాజీవ్ గాంధీ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఎంఎస్ఎంఈ ద్వారా కొత్త పరిశ్రమలు నెలకొల్పడానికి విశాఖ స్వర్గదామము అని వారు అభిప్రాయపడ్డారు.

## శ్రీ మాన్ పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి కి నేను సమర్పించే కవన హారతి



భా *సి* తమౌ నవ్య కవిత్వ సార ఫలమును చేమోడ్చి అర్పించి..
ఝు *రి* వలె ప్రవహించిన దేవనది పృథ్వి భాగము ను తాకినట్టుగా...
నీ *వె* న్నెల కిరణాల స్పర్శతో మురిసిన యీ వసుంధర నీతో అద్వైత సిద్ధిని పొంది..
ని *న్నె* దురుగా కాంచి నిలిచే క్షణములో ఆర్తిగా నీ కోసం క్షణమోయుగమై చరించి..
కా *ల* గమనంలో నిరంతరం నీ చెలిమిని కోరే చిత్రసీమకు ఊపిరి పోసే ప్రాణప్రభువై..
మా *రే* డు వనాంతరాన పికమై నిత్య ప్రమోదంతో తేజరిల్లే నిన్ను...
చూ *డా* లని వనాలను గాలించి నన్ను నేను కోల్పోయి నీ చైతన్య మయిన వేళ..
అ *వి* చ్ఛిన్న స్వచ్ఛ రమణీయ దివ్య కవితా సామ్రాజ్య నిర్మాతవై..
వి *రి* ంచి కృపతో విశ్వాంతరాళ అనంత విన్యాసాల విభూతివై..
వా *గీ* శుని అంతరంగాన్ని ఆశ్రయించిన జీవాత్మవై..
స *త* తము అతి సౌందర్య మనోజ్ఞ సద్యస్ఫూర్తియు,భావ సంపదయు,భాస్వద్భక్తి శోభిల్లుతూ..
త్రి *పు* రాసురుల మదమణచిన హరునకు ఘనమౌ భక్తి కవనమాలలు కట్టి కైమోడ్చి..
అ *వా*ంఛితమై అల్పాల్పంబగు వానికై తిరుగు ఆరాటమును మాని, శివోహమన్న స్థితిలో..
వీ *డ*ని స్నేహ హస్తమునందించి బుద్ధి ప్రాభవమెల్ల హృద్యమై సద్బోధనలు చేసి...
వి *నీ* ల ధవళ కైలాసంబును మించినట్టి కవితా కర్పూర శైలంబై జ్ఞానాగ్ని చే వెలిగి...
అ *సా* మాన్య మాన్యునిగా వాక్సంపత్తిని వత్తిగా చేసి కవితా రస దివ్వెలుగా వెలిగించి..
మే *టి* యైన నట గంభీర నిచ్చల నిర్మల 'ధీ'విభవప్రభల నీలిసముద్రుడవై..
ఆ *రా* ధనా భావ ముగ్ధామోదరస ప్రసిద్ధ కవితా విభూతీశునిగా..
ని *గ* మాగమ రూప గగనాంభోనిధిలో ప్రభవించిన శశాంకునివలె..
అ *ల* సినీ వినీలాకాశంలో నిత్యం నడయాడే ఆకాశదీపంలా ప్రకాశించే..
సీతా *రా* మా! సన్మౌనీంద్రా! *సిరివెన్నెల* కురిపించేందుకు కైలాసవాసానికేగిన మీకు యిదే నా కవనహారతి!

ఇది నా స్వీయ భావన అని హామీ ఇస్తున్నాను

పిల్లా వెంకట రమణమూర్తి విశ్రాంత సంస్కృత అధ్యాపకుడు
బి వి కె కళాశాల విశాఖపట్నం.

## అరుకు బిజెపి గిరిజన మోర్చా కార్యవర్గం మరియు ఉత్తరాంధ్ర గిరిజన మోర్చా పాదధికారుల సమావేశం

పాడేరు (విజయభాను న్యూస్) అరుకు వ్యాలీ వెంకటేశ్వర కల్యాణ మండపం లో అరుకు గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యర్శి కె. ఆనంద్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మరియు బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఇంచార్జ్ కొనిగిరి నీలకంఠం పాల్గొన్నారు. వారు మాట్లాడుతు గిరిజన ప్రాంతంలో సమస్యలపై పోరాడుతూ పార్టీ గతంలో కన్నా పార్టీ బలపర్చాలని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వతంత్రం కోసం పనిచేసిన గిరిజన స్వాత్రాంత్ర సమర యోధులు లను స్మరించుకొంటూ.. ముందుకు వేల్లాలని అన్నరు కేంద్ర ప్రభుత్వం పథకలు అన్ని ప్రజల్లో తీసుకుని వెళ్ళాలి అన్నారు. ఈ కార్యక్రమం లో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కె.ఉమా మహేశ్వరావుగారు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కె.కృష్ణారావుగారు ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ కె. కురుస రాజారావుగారు బీజేపీ అరుకు జిల్లా అధ్యక్షులు పాంగి, రాజారావు గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గం సభ్యులు పీతంబరం రామ్ నాగేశ్వరావు, ఎం.గోపాల పాత్రుడు. దేవానరాజు, లోవరాజు పాల్గొన్నారు.


## గ్రామ చైతన్య పాదయాత్రకు మద్దతు తెలిపిన శివప్రసాద్




కొయ్యూరు (విజయభాను న్యూస్) : పాడేరు మండలం కాడెలి గ్రామానికి చెందిన దుడ్డు సత్యనారాయణ చేస్తున్న 11 మండలాల గ్రామ చైతన్య పాదయాత్ర ప్రారంభ సందర్భంగా డౌనూరులో అరకు ఎంపి మాధవి భర్త, నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# దేవ దేవుడు.. శ్రీ వేంకటేశుడు

## సంకీర్తన



**వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన**
**వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి**

బ్రహ్మాండంలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం లేదు. అలాగే శ్రీనివాసుడికి సాటిరాగల దేవుడు ఇటు భూతకాలంలో కానీ.. అటు భవిష్యత్తులో కానీ మరెవరూ ఉండరు... ఇదీ శ్లోకానికి అర్థం.

తిరుమల పుణ్యక్షేత్రం కలియుగ టళికుంతమని ప్రసిద్ధి. ఈ ప్రశస్తికి మూలకారణం.. స్వయం వ్యక్త స్వరూపంలో వెలిసిన శ్రీవేంకటేశ్వరుడు. తిరుమలగిరిపై పవిత్రాద్భుతమైన ఒక సాలగ్రామశిల ద్వారా స్వయం భూగా వెలసిన శ్రీ వేంకటేశ్వరుణ్ణి శ్రీనివాసుడని, సప్తగిరీశుడని, ఏడుకొండలవాడని, బాలాజీ, తిరుమలప్ప, తిమ్మప్ప అని.. ఇలా ఎన్నో పేర్లతో భక్తజనులు ఆర్తిగా సంబోధిస్తూ ఉన్నారు. ఆనందనిలయుడె%న శ్రీవారు నెలకొన్న బంగారు మందిరానికి ఆనంద నిలయమనే వ్యవహారం అనాదిగా ప్రసిద్ధమై ఉంది.

**స్థలపురాణం**

కలియుగారంభంలో... అనగా సుమారు 5వేల సంవత్సరాల క్రితం.. వక్ష స్థల మహాలక్ష్మి సమేతంగా ఆవిర్భవించిన శ్రీనివాసునికి తరతరాలుగా ఎందరో భక్తులు మందిర, గోపుర, ప్రాకార, మహా ద్వారాలు నిర్మిస్తూ వచ్చారు. వేంకటపతికి నిత్యోత్సవ, వార్షికోత్సవ, పక్షోత్సవ, మాసో త్సవ, సంవత్సరోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నారాయణ వనం అధిపతులు ఆకాశరాజు, తొండమాన్ చక్రవర్తి, పల్లవరాణి సామవై, విజయనగర సామ్రాజ్యాధీశులు సాళువ నరసింహ రాయలు, శ్రీకృష్ణ దేవరాయలు, తిరుమలరాయలు, అచ్యుత రాయలు ఇలా.. ఎందరో మహానుభావులు.. ఇక్కడ అద్భుత నిర్మాణాలను చేపట్టి అపూర్వసేవా కైంక ర్యాల నెలవుగా తిరుమల క్షేత్రాన్ని తీర్చిదిద్దారు.

శ్రీవారిని దర్శించుకునే భక్తులు ముందుగా క్షేత్రపాలకుడైన వరాహస్వామివారిని దర్శించుకోవాలని స్థలపురాణంలో ఉంది. అలాగే స్వామి వారి దర్శనానంతరం... తిరుపతిలో పద్మావతి /బీబీనాంచారి/ అలివేలుమంగ అమ్మవారిని, గోవిందరాజస్వామి వారిని దర్శించుకోవాలి. తిరుమలగిరులలో ఉన్న పవిత్ర ఆకాశ గంగ.. పాపనాశనం.. వకుళమాత ఆలయం,, హాథీరాంజీ మఠం.. త్రిదండి జీయర్‌స్వామివారి మఠం.. వన్యప్రాణుల పార్క్.. వంటి ఆధ్యాత్మిక-పర్యాటక ప్రాశస్త్య మున్న ప్రాంతాల్ని దర్శించుకోవచ్చు. తితిదే బస్సు సర్వీసులతో పాటు ఆయా ప్రదేశాలకు ప్రైవేటు వాహ నాలూ అందుబాటులో ఉంటాయి. తలనీలాలు మొక్కు బడి ఉన్నవారు తప్పనిసరిగా స్వామివారి కల్యాణకట్ట వద్దనే తలనీలాలు సమర్పించాలి

**శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన వేళలు**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శన వేళలు ఒక్కోరోజు ఒక్కోవిధంగా ఉంటాయి. స్వామివారికి జరిగే నిత్య, వారపు సేవలను బట్టి ఆయా సమయాలను తితిదే నిర్దేశించింది. టిక్కెట్లను ముందస్తుగా అంతర్జాలం, ఈ-దర్శన్, తపాలా శాఖ ద్వారా విక్రయిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రంలోపు నిర్దేశించిన సమయంలోపు శ్రీవారిని దర్శించుకునే వేళలను ఎంపిక చేసుకోవచ్చు. ఎంపిక చేసుకున్న సమయం టిక్కెట్టుపై ముద్రిత మవుతుంది. ఈ సమయానికి మాత్రమే ఆలయానికి చేరుకోవడానికి వరుస వద్దకు రావాల్సి ఉంటుంది.

ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నిత్యం రూ.300 ధర వంతున 26వేల టిక్కెట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. 56 రోజులకు ముందుగా టిక్కెట్లను పొందే అవకాశం ఉంది. విశేష పర్వదినాల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని టిక్కెట్ల సంఖ్యను దేవస్థానమే తగ్గిస్తుంది.

# 54వ వార్డు లో కార్తీక్ కుట్టా ఆధ్వర్యంలో ఘనంగా గంటా జన్మదిన వేడుకలు




కంచరపాలెం (విజయభాను న్యూస్) : మాజీ మంత్రివర్యులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు గ్రేటర్ విశాఖ 54 వ వార్డు అధ్యక్షులు కార్తీక్ కుట్ట ఆధ్వర్యంలో స్థానిక ఐటిఐ జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా గంటా పుట్టినరోజు వేడుకలకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కేక్ ను టిడిపి అభిమానులు కార్యకర్తల సమక్షంలో కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ కుట్టా మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు రాజకీయాలలో ఉంటూ నిత్యం ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రజల్లో ఉంటూ ఓటమి ఎరుగని నాయకుడిగా గుర్తింపు పొందిన గంటా శ్రీనివాసరావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా నలుమూలల లో గంటా శ్రీనివాసరావుకు ప్రజాదరణ ఉందని ఎక్కడి నుంచి పోటీ చేసినా ప్రజల దీవెనలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ యు వి టి శేఖర్ సీనియర్ నాయకులు పితాని రమణ, రాజు, పివి రమణ, యల్లపు ఆదినారాయణ, నాగుల రాజు,సుధా, సురేష్, రెడ్డి గారు పాల్గొన్నారు.



## రేఖవానిపాలెం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు

### వార్డ్ నెంబర్లు ప్రమాణ స్వీకారం

భీమునిపట్నం: రేఖవానిపాలెం గ్రామ పంచాయతీలో నూతన సర్పంచ్ గా బుధవారం సమ్మిడి శ్రీనివాసరావు, వార్డ్ నెంబర్లు ప్రమాణ స్వీకారం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ వాసురాజు పాల్గొన్నారు. స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ, ఈవో ఆర్ డి పంచాయతీ సెక్రెటరీ, సచివాలయం సిబ్బంది, వైఎస్ఆర్ సిపి నాయకులు, వాలంటీర్లు కలిసి నూతన సర్పంచ్ సమ్మిడి శ్రీనివాస్ రావు గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పంచాయతీ గ్రాంట్ల కింద 969 కోట్ల విడుదల

న్యూఢిల్లీ : 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఈ ఆర్థిక సంవత్సరంలో పంచాయతీ గ్రాంట్ల కింద ఆంధ్రప్రదేశ్‌కు 1939 కోట్ల రూపాయలు కేటాయించగా ఇప్పటి వరకు 969 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు బుధవారం రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబుగా పంచాయతీ రాజ్ శాఖ సబాయ మంత్రి కేఎం పాటిల్ తెలిపారు. 2020 నుంచి 26 వరకు 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు పంచాయతీ గ్రాంట్లను ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో పంచాయతీ గ్రాంట్ల కింద ఆంధ్రప్రదేశ్‌కు 2625 కోట్లు కేటాయించగా ఆ మొత్తం నిధులను విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు.

# ముత్యాలమ్మపాలెంలో ఒటియస్ పత్రాలు అందజేత



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ గ్రామ సచివాలయంలో 4గురుకి ఒటియస్ పత్రాలును సర్పంచ్ చింత కాయల సుజాత ముత్యాలు ,ఎంపిటిసి అర్జిల్లి రవిదేవి చేతులు మీదగా లబ్దిదారులుకు అందజేశారు. అనంతరము వీళు ్ మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న శాశ్వత గృహ హక్కు పథకం(ఓ.టి.ఎస్) లో భాగంగా లబ్ధిదారుల తో ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు రుణమాఫీ క్రింద చెల్లింపులు చేయించి లబ్ధిదారుని పేరు మీద వన్టైమ్ సెటిల్మెంట్ కింద పదివేల రూపాయలతో ఒన్ టైం సెటిల్మెంట్ కింద స్థలాన్ని మరియు ఇంటిని వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయి స్తారు అన్నారు. దీంట్లో బాగంగా 4 లబ్ధిదారులకు ఋణ విమోచన ధ్రువ పత్రాలును అందజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు, ఎంపీటీసి అర్జిల్లి దేవి రవి, మాజీ ఎంపీటీసి చింతకాయల అమ్మోరు, కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, మాజీ కోఆప రేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు, పంచాయతీ సెక్రటరీ సోము నాయుడు, వీఆర్ఓ అప్పారావు, హౌసింగ్ ఎఇ రెడ్డి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రమణ బాబు,గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# వినికిడి యంత్రం అందజేత

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం డౌనూరు గ్రామానికి చెందిన కొండపల్లి సత్యవతికి చేవులు వినిపించకపోవడంతో నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివప్రసాద్ ఆదేశాల మేరకు డౌనూరు ఎంపిటిసి బిడిజాన అప్పారావు, సర్పంచ్ పొట్టిక భవానీ చేతుల మీదుగా వినికిడి మిషన్‌ను బుధవారం అంద జేశారు. ఇలాంటి సేవా కార్య క్రమాలు మరెన్ని చేయాలని ప్రజ లకు, ప్రజల పక్షాన ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డౌనూరు సురేష్‌పట్నాయక్, రొబ్బసింగి పండ్ర గంగరాజు, ఉల్లి రామ్మూర్తి, పోతురాజు, మాజీ సర్పంచ్ నీలాపు సూరిబాబు పాల్గొన్నారు.



వినికిడి మిషన్లు అందజేస్తున్న దృశ్యం

# పారిశుద్ధ్య కార్మికురాలుకు పాదాభివందనం చేసిన నగర మేయర్

## మొదటి ర్యాంకు లక్ష్యంగా కృషి చేద్దామన్న కమిషనర్

## వేడుకగా జరిగిన విశాఖ స్వచ్ఛ అమృతోత్సవం




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్వచ్ఛ సర్వేక్షన్-2022లో మొదటి ర్యాంకు లక్ష్యంగా కృషి చేద్దామని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పిలుపునిచ్చారు. బుధవారం వి.ఎం.ఆర్.డి.ఎ. చిల్డ్రన్ ఎరీనా ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛ విశాఖ అమృతోత్సవం-2021 కార్యక్రమంలో విశాఖ నగరానికి 9వ ర్యాంకు సాధనలో మమేకమైన వారిని అభినందించారు. జివిఎంసి పరిధిలో అన్ని జోన్లకు సంబంధించిన ఈ వేదికపై ప్రశంసాపత్రాలు అందించి జ్ఞాపికలను బహుకరించారు. స్వచ్ఛ సర్వేక్షన్-2022లో విశాఖ నగరానికి మొదటి స్థానం సాధించే దిశగా అందరూ కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ, నగరానికి 9వ ర్యాంకు సాధనకు కృషిచేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. దినదిన అభివృద్ధి చెందుతున్న విశాఖనగరంలో నిత్యం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జి. మహాలక్ష్మి అనే పారిశుద్ధ్య కార్మికురాలుకు మేయర్ పాదాభివందనం చేశారు. ఇది పారిశుద్ధ్య కార్మికుల అందరికి పాదాభివందనం చేసినట్టుగా ఆమె వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆశయాల మేరకు పరిశుద్ధ ఆంధ్రప్రదేశ్ ను సాధించే దిశగా, స్వచ్ఛ విశాఖ లక్ష్యంగా అందరం కృషి చేద్దామన్నారు. తొమ్మిదవ ర్యాంకు సాధనలో ప్రజలను మమేకం చేస్తూ చేసిన కృషిని ప్రస్తావించి, వచ్చే ఏడాది సాధించబోయే ర్యాంకు ప్రథమ స్థానంలో ఉండాలని అభిలషించారు. పారిశుద్ధ్య కార్మికుల నుండి ఉన్నత స్థాయి ఉద్యోగులు వరకు చేసిన కృషి ఫలితమే ఈ 9వ ర్యాంకు సాధన అని ప్రస్తుతించారు. జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్-2022లో మొదటి ర్యాంకు సాధించడానికి జివిఎంసి ఎంతో దూరంలో లేదని అన్నారు. అవసరమైన ప్రణాళికా కృషితో సాధించి తీరుతామని పిలుపునిచ్చారు. పాలక మండలి సహకారంతో జివిఎంసి యంత్రాంగం సమిష్టి కృషితో ఈ మొదటి ర్యాంకు సాధన కష్టం కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆశయాలను, స్వచ్ఛ సర్వేక్షన్ లక్ష్యాలను క్లీన్ ఆంధ్ర ప్రదేశ్(క్లాప్)లో భాగంగా పరిశుద్ధ విశాఖగా మల్చుకుందామని ఆశించారు. ప్రణాళిక, పర్యవేక్షణ అమలులపై దృష్టి సారిస్తే వచ్చే స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకులలో విశాఖ నగరం మొదటి స్థానంలో నిలుస్తుందని ఆశించారు.

ఇదే కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్ మాట్లాడుతూ ప్రజలు, నివాసిత సంక్షేమ సంఘాల సహకారంతో, అందరి సమిష్టి కృషితో విశాఖ నగరం తప్పకుండా ప్రధమ స్థానంలో నిలుస్తుందని ఆశిస్తూ, పాలకమండలి సంపూర్ణ సహకారం ఎప్పుడూ తోడుగా ఉంటుంద న్నారు. వైసిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు తదితరులు మాట్లా డిన కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన ఇంజనీర్ పి.రవి కృష్ణంరాజు, అదనపు కమిషనర్ ఇంచార్జ్ మరియు జాయింట్ డైరెక్టర్ (అమృత్) డి. విజయభారతి మాట్లా డుతూ జివిఎంసి యంత్రాంగం ఈలక్ష్య సాధనకు నిరంతరం కృషిచేస్తోందన్నారు. జివిఎంసి ప్రధాన వైద్యాధికారి స్వచ్ఛభారత్ నోడల్ అధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి మాట్లాడుతూ దేశంలోనే అన్ని నగరాల పోటీలలో స్వచ్ఛ సర్వేక్షన్ నందు విశాఖనగరం తొమ్మిదవ ర్యాంకు సాధించిన కృషిని వివరించారు. స్వచ్ఛ సర్వేక్షన్-2021లో ఆరువేల మార్కులకుగాను 4717.92 మార్కులను జివిఎంసి సాధించినట్లుగా తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "పేరక్ దావూద్ సమ్మాన్" అవార్డు కేటగిరీలో రజత పతకం పొందామన్నారు. చెత్తరహిత నగరాల పోటీలో త్రీ స్టార్ రేటింగ్ గుర్తింపు స్థాయిని సాధించామన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ(బెస్ట్ సిటీ ఇన్ సిటిజెన్స్ ఫీడ్ బ్యాక్)లో జాతీయ స్థాయిలో మొదటి స్థానం జివిఎంసి కైవసం చేసుకుందన్నారు. వచ్చే స్వచ్ఛ సర్వేక్షన్ లో "గార్బేజ్ ఫ్రీ సిటీ" పోటీలో జివిఎంసి సెవెన్ స్టార్ రేటింగ్ ని పొందుటకు కృషి చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ లో 9వ ర్యాంకు సాధనలో మమేకమైన సుమారు 250 మందికి అనగా పారిశుద్ధ్య కార్మికుల నుండి ఉన్నత స్థాయి అధికారులు, జోనల్ కమిషనర్లు, ఇంజనీరింగ్, నీటి సరఫరా, టౌన్ ప్లానింగ్, పారిశుధ్యం, యుసిడి, ఇతర విభాగాలకు చెందిన వారు మరియు హెచ్ పి సి ఎల్, విశాఖ రిఫైనరి జెనరల్ మేనేజర్ నగేష్, పి.ఆర్.ఒ. కాళీ, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ కన్వీనర్ ప్రొఫసర్ వి. బాల మోహన్ దాస్, నివాసిత సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొని మేయర్, కమిషనర్ చేతుల మీదగా ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాస రావు, డిప్యుటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా అంబలం పూజ



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన క్రీడా శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు బుధవారం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో చేపట్టిన అంబలం పూజ అత్యంత వైభవంగా జరిగింది. భవానీలు, అయ్యప్ప స్వాములు ఉదయం నుండి ఆ స్థలానికి చేరుకున్నారు. అయ్యప్ప పాటలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో భవానీలు, స్వాములు అత్యధిక సంఖ్యలో విచ్చేసి పూజలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి ప్రసాదం స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గాడు వెంకటప్పడు,బిసి సెల్ అధ్యక్షులు బోని బంగారు నాయుడు, వైకాపా నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలింపునకు మరో మార్గం

## బేకరీ కుకీస్ రూపంలో గంజాయ్ స్మగ్లింగ్



కంచరపాలెం (విజయభాను న్యూస్) : గంజాయి స్మగ్లింగ్ కు కాదేది అనర్హం అంటున్నారు స్మగ్లర్లు. అందుకేనేమో గంజాయ్ ను బేకరీలో అమ్మే కుకీస్ రూపంలో తయారు చేసి సప్లై చేస్తున్నారు. బుధవారం వెలుగు చూసిన ఈ బాగోతం ఎస్ ఇ బి, ఎక్సైజ్ అధికారులను ఆశ్చర్యపరిచింది. నగరంలోని ఎంవిపి కాలనీ, ఉషోదయ జంక్షన్ వద్ద అందిన సమాచారం మేరకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ ఇ బి) ఇన్స్పెక్టర్ కే సురేష్, సిబ్బంది దాడి చేసి బొడ్డు ఆదిత్య (30) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా గంజాయితో తయారు చేసిన 17 కుక్కీలు దొరికాయి. సదరు వ్యక్తి వాటిని కుటుంబంతో కలిసి కాశీకి వెళ్ళి నప్పుడు 22 గంజాయ్ కుకీలను ఖరీదు చేసి నట్టు వెల్లడించారు. వాటిని ఇక్కడకు తీసుకు వచ్చి 22లో మూడింటిని దీపు అనే వ్యక్తికి, మరో రెండింటిని కృష్ణ చౌదరికి అమ్మినట్టు గుర్తించారు. మిగిలిన పదిహేడు కుకీలను, ఒక సెల్ ఫోనును అతను నుండి స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో కుక్కి 55 50 గ్రాములు బరువుతో, మొత్తంగా 935 గ్రాములు ఉన్నట్టు సీఐ కే సురేష్ వెల్లడించారు. కేసును ఎస్ఇబి సర్కిల్ -2 అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# వైస్సార్ క్రికెట్ టోర్నమెంట్ లోగో ఆవిష్కరణ




ములగాడ (విజయభాను న్యూస్) : 58వ వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య వైస్సార్ క్రికెట్ టోర్నమెంట్ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని లోగో ఆవిష్కరించారు. బుధవారం జీవీఎంసీ 58వ వార్డులో జరిగిన ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ యువత క్రీడలు మీద దృష్టి పెట్టాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అని అందరు ఆరోగ్యంగా ఉండడమే మన ముఖ్య మంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి ఆశయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీని మర్యాద పూర్వకంగా కలిసిన

# నాయకులు



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లి సినియర్ సివిల్ జడ్జికోర్టుకు అడిషినల్ పబ్లిక్ ప్రోసిక్యూటర్ (ఎపిపి) గా నియమితులైన అనకాపల్లి సినియర్ న్యాయవాది బుద్ధవెంకట సత్యనారాయణ (రమణాజీ)ను దేశపాత్రునిపాలెం నాయకులు శనివాడ ప్రకాష్, శనివాడ శ్రీను, యర్రంశెట్టి జనార్ధన్ రావు, యర్రంశెట్టి ఉపేంద్ర మరియు పి.బోనంగి నాయకులు ఇల్లపు శివ పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరము దుశాలువాతో సత్కరించారు..

# దిమ్మె ను కూల్చేశారంటూ ఆటో డ్రైవర్లు మేయర్ కు వినతి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బీచ్ లో ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో ఉన్న వేవ్స్ అపార్ట్మెంట్ ఎదురుగా రావి చెట్టు అన్నం తినే దిమ్మెను ధ్వంసం చేసి కంచి వేయించడం పట్ల అక్కడే 40 ఏళ్లుగా ఉన్న ఆటో డ్రైవర్ల యూనియన్ ఆందోళన బాట పట్టారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు తో పాటు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమార్ ని కలిసి వారి ఆవేదనను వెలిబుచ్చారు. అలాగే స్థానిక కార్పొరేటర్ ఉరుకిటి నారాయణరావు కూడా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఆటో కార్మికులు అందరూ కలిసి భోజనం చేసేందుకు, సేదతీరేందుకు జీవీఎంసీ స్థలంలో ఉన్న చెట్టూ చుట్టూ దిమ్మె వేయించుకున్నారు. దీనిని ఎదురుగా ఉన్న అపార్ట్మెంట్ ఓనర్ చూసి ఓర్వలేక తనకున్న బలంతో పొక్లేయన్ తెప్పించి విరగొట్టడం తో ఆటో డ్రైవర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మేయర్ హరి వెంకట కుమారి, కార్పొరేటర్ నారాయణ రావులు సానుకూలంగా స్పందించి జీవీ ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామనీ హామీ ఇచ్చారు.

# సిరివెన్నెల వారికి శంకర మఠం సభ్యుల సంతాపం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సిరివెన్నెల సీతారామశాస్త్రి మృతి కి విశాఖపట్నం శంకర మఠం అధ్యక్షులు డాక్టర్. రవిరాజ్, ట్రెజరరు కేసాప్రగడ నరసింహామూర్తి ఒక ప్రకటన లో సంతాపం తెలియజేశారు.

30-08-2021 తేదీన సిరివెన్నెల వారు విశాఖపట్నం శ్రీ శంకర మఠం విచ్చేసిన సందర్భంలో శంకరుని పై వారు ఆశువు గా ఆలపించిన గీతాన్ని వారు గుర్తు చేసుకున్నారు.

# సేవకులుగా క్రైస్తవ సమాజానికి సేవ చేయాలి

**- రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ**



ఈస్ట్ గోదావరి (విజయభాను న్యూస్) : మండపేట ది. రామచంద్రపురం బాప్తిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జాన్ వెస్లీ

మాట్లాడుతూ క్రిస్టియన్ అందరికి ముందుగా క్రైస్తమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించడం ఇది దైవ కృపా అని నేను అనుకుంటున్నాను. సేవకులు గా మీరు మరింత సేవలు క్రైస్తవ సమజనికి మీకు చెయాలి అని కోరుకుంటున్నాను , అందరూ సహోదారులుగా కలసి మెలిసి ఉండాలి అని అన్నారు. క్రిస్టియన్స్ కోసం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నో పతకాలు ప్రవేశపెట్టారు . ఈ నెల నుంచి దైవ సేవకులు కి గౌరవ వేతనం కూడా ఇస్తున్నారు. నవరత్నాల ద్వారా పరిపాలన సాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారు. నేను తపలకుండా నా పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తాను అని అన్నారు ఈ కార్యక్రమం రెవరెండ్ ఆల్ఫ్రెడ్ సుధాకర్, రెవరెండ్ లీలాగ్రేస్, రెవరెండ్ డాక్టర్. జి. రుబైనే, రెవరెండ్ మట్ట రాజు, చినబాబు , జేమ్స్ పాల్ మరియు పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గిరి విజ్ఞాన సంబరాలకు ఏర్పాటు చేయండి

**- ఐటీడీఏ పిఓ గోపాలకృష్ణ రోణంకి...**



పాడేరు (విజయభాను న్యూస్) : గిరిజన విజ్ఞాన సంబరాలు 2021 నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ ఆదేశించారు.అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పేరేచర్ల లో నవంబర్ 26 నుండి 29 వరకు జరిగిన పోటీలో కొయ్యూరు రెజ్లింగ్ అకాడమీ విద్యార్థులు 26 మంది విద్యార్థులు పాల్గొని 17 బంగారు ,2 సిల్వర్ ,3 రజిత పతకాలను సాధించారు. రెజ్లింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం ప్రాజెక్టు అధికారి ఆయన కార్యాలయంలో పథకాలను విద్యార్థులకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు క్రీడలతో పాటు బాగా చదువుకోవాలని సూచించారు. గిరిజన విజ్ఞాన సంబరాల్లో క్రీడల సంస్కృతిక కార్యక్రమాలు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జీ విజయకుమార్ ను ఆదేశించారు. పాఠశాల స్థాయి మండల స్థాయి ఐటిడిఎ స్థాయిలో పోటీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జట్టు కోచ్ ఏ నూకరాజు, పిడీలు ఎస్ సింహాచలం ,పి సింహాచలం, కృష్ణ కుమారి, కె సుధారాణి, సుబ్బారావు, గంగాభవాని, కె అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా ను జయప్రదం చేయండి



గాజువాక (విజయభాను న్యూస్) : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద రిలే నిరాహార దీక్ష ప్రారంభించి డిసెంబర్ 8వ తారీకు నాటికి 300 రోజులు పూర్తవుతున్న సందర్భంగా పాత గాజువాక జంక్షన్ లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వేలాది మంది కార్మికులతో ధర్నా నిర్వహించాలని ప్రతినిధులు పిలుపునిచ్చారు. బుధవారం ఉక్కునగరం సిఐటీయూ కార్యాలయంలో పోరాట కమిటీ ప్రతినిధులు మహాలక్ష్మి నాయుడు అధ్యక్షతన ఉదయం10.30 గంటలకు సమావేశం నిర్వహించారు. దీనిలో పాటల రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి హఠాత్ మరణానికి సంతాపాన్ని ప్రకటించారు. పోరాట కమిటీ నాయకులు సి ఐ టి యు వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ జె సింహాచలం ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ దీక్షా శిబిరం ప్రారంభించి 300 రోజులు పూర్తవుతున్న సందర్భంగా పాత గాజువాక జంక్షన్ లో డిసెంబర్ 8వ తారీఖున వేలాది మంది కార్మికులతో ధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నెల 6 వ తారీఖున కోటి సంతకాలలో భాగంగా పూర్తి రోజు ప్లాంట్ లో ప్రతి విభాగం లోని ప్రతి ఒక్కరినీ కలిసి వారి సంతకాలను సేకరించాలని నిర్ణయించారు. గత నెల 26వ తారీఖున జరిగిన వంటావార్పు కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని వారు అభినందించారు.

ఈ సమావేశంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు జె అయోధ్య రాం, గంధం వెంకట్రావు, డి ఆదినారాయణ, వై. మస్తానప్ప, దొమ్మేటి అప్పారావు, బొడ్డు పైడిరాజు, వరసాల శ్రీనివాస్, డి వి రమణ రెడ్డి,విళ్ళ రామ్ మోహన్ కుమార్, కొమ్మినేని శ్రీనివాస్, కామేశ్వరరావు, సిహెచ్ సన్యాసిరావు, ఎల్ వి రమణ, డేవిడ్, జి ఆర్ కె నాయుడు, అప్పలరాజు, వైటి దాస్, జె. సింహాచలం, కె సత్యనారాయణ రావు, సంపూర్ణం, కరణం సత్యారావు, ఒప్పంద కార్మిక సంఘాల ప్రతినిధులు శ్రీనివాసరాజు, నమ్మి రమణ, కొవిరి అవతారం తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పిసిఎల్ ను అభినందించిన జివియంసి మేయర్

**- విశాఖ అభివృద్ధిలో హెచ్‌పిసిఎల్ సహకారం అభిలషణీయం**

**- ప్రశంసాపత్రం అందజేసి అభినందించిన జీవీఎంసీ అధికారులు**



గాజువాక (విజయభాను న్యూస్): విశాఖ నగర అభివృద్ధికి హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ విశాఖ రిఫైనరీ సంస్థ అందిస్తున్న సహకారాన్ని జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమీషనర్ లక్షీశ లు కొనియాడారు. బుధవారం సిరిపురంలోని ఉడా చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ పిసిఎల్ జి.ఎం(హెచ్ఆర్) కె.నగేష్ కు ప్రశంసాప్రతం, జ్ఞాపికను బహూకరించి అభినందనలు తెలిపారు. సామాజిక బాధ్యతగా హెచ్ పిసిఎల్ విభిన్న రంగాలకు అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా మేయర్, కమీషనర్లు గుర్తుచేశారు. స్వచ్ఛభారత్ ను సాకారం చేసే దిశగా హెచ్ పిసిఎల్ అందించిన వినూత్నమైన ప్రాజెక్టులైన డిజిటల్ డిస్ ప్లే బోర్డులు, బాటిల్ క్రషింగ్ మెషీన్లు అందించడం, డస్ట్ బిన్ల పంపిణీ కార్యక్రమాలను చేపట్టిందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా హెచ్ పిసిఎల్ హెచ్ ఆర్ (జిఎం) కె.నగేష్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ ను ప్రోత్సహిం చడంలో హెచ్ పిసిఎల్ ఎల్లవేళలా ముందుం టుందన్నారు. జాతీయ స్థాయిలో స్వచ్ఛసర్వేక్షన్ 2021లో 9వ స్థానాన్ని సాధించడం, దీనిలో హెచ్ పిసిఎల్ సైతం భాగం కావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్‌పిసిఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సంక్షేమం సీఎం జగన్ తోనే సాధ్యమైంది

- ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుతో పార్టీ పదవుల్లో స్థానం కల్పించారు
- విశాఖ వేదికగా రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎం.ఎల్.ఏ అదీప్ రాజు, నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు





కంచరపాలెం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన లో రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలని పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు,నెడ్ క్యాప్ చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పేర్కొన్నారు. స్థానిక కంచరపాలెం ఓల్డ్ ఐ టీ ఐ జంక్షన్ లో ఉన్న ఓ ప్రైవేటు కళ్యాణమండపంలో నాయి బ్రాహ్మణ రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ ధన్వంతరి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సిద్ధవటం యానందయ్యా హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. విశాఖ జిల్లా అధ్యక్షుడిగా నరవ పైడిరాజు, ప్రధాన కార్యదర్శిగా దేవగుప్తం రమేష్, కోశాధికారిగా గోవాడ సురేష్ కుమార్, జిల్లా యువజన అధ్యక్షుడిగా కోడూరు గణపతి, జిల్లా గౌరవ అధ్యక్షుడిగా చల్లపల్లి అప్పలరాజు, జంప సత్యం, వర్కింగ్ అధ్యక్షులు గా గన్ రెడ్డి సన్యాసిరావు, ఉపాధ్యక్షులు ఆర్గనైజింగ్ సెక్రటరీ లో కార్యదర్శులుగా వివిధ మండలాల నుంచి వచ్చిన వారికి స్థానం కల్పించారు. ఈ నూతన కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు అదీప్ రాజు, కేకే రాజు మాట్లాడుతూ శతాబ్దాల చరిత్ర కలిగిన నాయి బ్రాహ్మణులకు గత ప్రభుత్వాలలో వివక్షత చూపించారని. సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎన్నో సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని, పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తున్నారని తెలియజేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణలంతా సీఎం జగన్ సారధ్యంలో పని చేయుటకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వం అన్ని రంగాలకు ప్రాధాన్యతనిస్తుంది



- వై.ఎస్.ఆర్ ఆరోగ్య ఆసారా పథకం కింద 6.91 లక్షల మందికి రూ.454 కోట్ల సాయం.
- పేదల సొంతింటి కల నెరవేరుస్తాం.
- జగనన్న విద్యా దీవెన పథకం మూడో విడతగా 11.03 లక్షల విద్యార్థులకు లబ్ధి
- విశాఖ నాస్ కామ్ సెంటర్ భవిష్యత్తులో సాంకేతిక అవసరాలు తీరుస్తోంది.
- ట్విట్టర్ లో ఎంపీ (రాజ్యసభ) విజయసాయిరెడ్డి

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : గత ప్రభుత్వ తప్పిదాల కారణంగా రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నా, సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం లేదని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థలు, సహకార రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు, ఆసుపత్రులు, ధార్మిక సంస్థలు, ఎయిడెడ్ కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తాజా నివేదికలో వెల్లడించిందని ఆయన చెప్పారు. ట్విట్టర్ వేదికగా బుధవారం నాడు పలు అంశాలపై స్పందిచారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకం బుధవారం నాటికి రెండేళ్లు పూర్తి చేసుకుందని ఆయన గుర్తు చేశారు. రోగి డిశ్చార్జి అయిన రోజునే బ్యాంక్ ఖాతాలో ఆసరా సాయాన్ని ఈ ప్రభుత్వం జమ చేస్తుందని వెల్లడించారు.ఈ ప్రభుత్వం ఆసారా పథకం కింద 6.91 లక్షల మందికి రూ.454 కోట్ల సాయం అందించిందన్నారు. పేదలందరికీ ఇళ్ల పథకం కింద నిర్మిస్తున్న 30 లక్షల ఇండ్లకు సంబంధించిన న్యాయ అడ్డంకులు తొలగిపోయాయన్నారు.హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసిన డివిజన్ బెంచ్, పిటిషన్లు ఉపసంహరించుకోవడానికి అనుమతిచ్చిందని ఆయన చెప్పారు. దీంతో ఇండ్ల నిర్మాణం పునఃప్రారంభం కావడంతో పాటు, పేదల సొంతింటి కల నెరవేరనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కేవలం అక్షరాస్యత మాత్రమే కాకుండా,పేద పిల్లలను పూర్తి శాతం గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 100% ఫీజు రీయింబర్స్ మెంట్ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. జగనన్న విద్యా దీవెన పథకం మూడో విడతగా 11.03 లక్షల విద్యార్థులకు గాను, 9,87,965 తల్లుల ఖాతాల్లో రూ.686కోట్లు జమచేసిందని ఆయన అన్నారు.విశాఖ కేంద్రంగా కేంద్ర ఔత్సాహిక పారిశ్రామిక, నైపుణ్యాభివృద్ధి శాఖ,ఏ.పి ప్రభుత్వం నేతృత్వంలో ఏర్పాటు చేసిన "నాస్ కామ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్" భవిష్యత్తులో సాంకేతిక అవసరాలు తీర్చే కేంద్రంగా పనిచేస్తుందన్నారు.

# రాష్ట్ర ప్రజల మెరుగైన జీవనం కోసం నిత్యం తపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారు

## జివియంసి 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రజల మెరుగైన జీవనం కోసం నిత్యం తపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారని జీవీఎంసీ 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు అన్నారు. బుధవారం వార్డు పరిధి 205 సచివా లయంలో ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బుక్ లెట్ రూపంలో ముద్రించి విల్లూరి భాస్కర రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విల్లూరి భాస్కర రావు చేతుల మీదుగా వివిధ పథకాల లబ్దిదారుల కు మంజూరు పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా విల్లూరి భాస్కర రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మనస్పూర్తిగా ఆలోచించి నిర్ణయం తీసుకున్నారన్నారు. ప్రజా సంక్షేమం,అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్నారని కొనియాడారు.ఉదయం వార్డులో పెన్షన్ దారుల ఇళ్లవద్దకు వెళ్లి విల్లూరి పెన్షన్ సొమ్ముని లబ్ధిద్రులకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో 35 వ వార్డ్ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెచ్ఐవి రోగుల పట్ల చిన్నచూపు చూడరాదు



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా అన్నవరంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురష్కరించుకుని ఎయిడ్ ర్యాలీని స్థానిన దేవస్థానం హైస్కూల్ నందు నిర్వహించి పిల్లలకు హెచ్ఐవి పట్ల అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ సత్య నారాయణ మాట్లాడుతూ హెచ్ఐవి అంటు వ్యాది కాదని,అంటించు కునే వ్యాది అని,అలాగే హెచ్ఐవి రోగులను చిన్న చూపు చూడరాదని,హెచ్ఐవి సోకిన రోగులు క్రమం తప్పకుండా ఏ.ఆర్.టి మందులు తీసుకుంటే వారిలో రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి దడాల.సతీష్, స్థానిక వైసీపీ నాయకులు కొండపల్లి.అప్పారావు,హైస్కూల్ ఉపాధ్యాయులు అనకాపల్లి.బుచ్చిబాబు,విద్యార్థులు,ఆరోగ్య సిబ్బంది,ఆశా వర్కర్లు మరియు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ సూపర్వైజర్ రామకృష్ణ, లింక్ వర్కర్ మణి తదితరులు పాల్గొన్నారు.

# సిరివెన్నెల పార్థివదేహం వద్ద నివాళులర్పించిన ప్రముఖులు























# ఓటిఎస్ స్వచ్ఛందమే

- మనమే నెంబర్ వన్ కావాలి - డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



జలుమూరు (విజయభాను న్యూస్) : జగనన్న శాశ్వత గృహ హక్కు పథకానికి సంబంధించి ఎవరి పై ఒత్తిడి ఉండదని, లబ్ధిదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విస్తృత ప్రయోజనాలు పొందాలని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. గత మూడు దశాబ్దాలలో ప్రభుత్వ ఇళ్లు మంజూరైన వారు గ్రామీణ ప్రాంతాలలో కేవలం రూ.10 వేలు చెల్లించడం ద్వారా వారు నివసించే గృహంపై శాశ్వత హక్కును పొందవచ్చని చెప్పారు. జలుమూరు మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో దాసన్న మాట్లాడుతూ ఓ టి ఎస్ పథకం అమలులో రాష్ట్రంలోనే జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టే బాధ్యతను స్థానిక ప్రజాప్రతినిధులు తీసుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గౌరవం తీసుకురావాలని అన్నారు. పథకం ప్రయోజనాల గురించి మాట్లాడుతూ వ్యక్తి గత అవసరాల నిమిత్తం క్రయవిక్రయాలకు ఉపయోగపడుతుందని, గృహ నిర్మాణంలో బ్యాంకుల నుంచి రుణ సదుపాయాలు పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. స్పష్టమైన టైటిల్ తో వారసులకు హక్కు అందించడం బాధ్యతని గుర్తెరగాలి అన్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా టిడిపి వ్యవహరించాల్సి ఉంది పోయి ప్రభుత్వం ఏ కార్యక్రమం తలపెట్టినా అడ్డుకోవడమే ధ్యేయంగా ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పేద ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంటే కోర్టులకు వెళ్ళడం ద్వారా వ్యవస్థలతో ప్రభుత్వాన్ని నియంత్రించాలని అనుకోవడం దారుణమన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కిల్లి కృపారాణి మాట్లాడుతూ ప్రభుత్వం చేసే మంచి పని అడ్డుకోవడమే ధ్యేయంగా కొన్ని దుష్టశక్తులు పనిచేస్తున్నాయని ప్రజలు వారిని క్షమించరని అన్నారు. అందుకు సంతబొమ్మాలి కార్యదర్శి ఉదంతమే ఉదాహరణ అని చెప్పారు. మొత్తం 24 అంశాలపై ఏకధాటిగా ఆరు గంటల పాటు జరిగిన ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ వాన గోపి, జడ్పీటీసీ మెండ విజయశాంతి, వైస్ ఎంపీపీ తంగి మురళి కృష్ణ, హౌసింగ్ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో జలుమూరు మండల పరిషత్తు ప్రత్యేక ఆహ్వానితుడిగా పైడి విఠల్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులుగా దొమ మన్మధలను ఎన్నుకున్నారు.

# సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో మార్పులు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో మార్పులు వస్తున్నాయని యలమంచిలి ఎమ్ఎల్ఏ యు.వి.రమణమూర్తి రాజు అన్నారు. బుధవారం మండలంలో అచ్యుతాపురం, దుప్పితూరు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు, సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మెన్ యు.సుకుమార వర్మ, ఎమ్పిపి కోన సంధ్య లచ్చన్నాయుడు, ఎమ్ఆర్ఒ రాంబాయి, జెడ్పిటిసి లాలం రాంబాబు, కో-జెడ్పిటిసి నర్మాల కుమార్, వైస్ ఎమ్పిపి పద్మావతి శ్రీనువాసరావు, సర్పంచ్లు కూండ్రపు విమలా నాయుడు, దేశంశెట్టి శంకర్రావు, ఎమ్పిటిసి ద్వారపురెడ్డి వెంకటలక్షి బాబ్జి, పూడి వాసు, పంచదార్ల పైడిరాజు, ఎమ్పిటిసి లాలం శ్రీను, తోట వెంకటేష్, కొమ్మోజు ఈశ్వర్రావు అధిక సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన సిరివెన్నెల కుటుంబం

హైదరాబాద్: తమ కుటుంబానికి అండగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు సిరివెన్నెల సీతారామశాస్త్రి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు సిరివెన్నెల కుమారుడు సాయి యోగేశ్వర్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. "మంగళవారం ఉదయం 10 గంటలకు కిమ్స్ ఆసుపత్రిలో ఉన్న మాకు సీఎం కార్యాలయం నుంచి ఫోన్ చేసి నాన్న ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆసుపత్రి ఖర్చులన్నీ చెల్లించాలని సీఎం ఆదేశించినట్టు అధికారులు చెప్పారు. సిరివెన్నెల నిన్న సాయంత్రం 4.07 గంటలకు మృతి చెందారు. సీఎం సంతాపం తెలిపారు. నాన్న అంత్యక్రియలకు ఏపీ మంత్రి పేర్ని నాని హాజరై.. ఆసుపత్రి ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందని, మేము కట్టిన అడ్వాన్స్ కూడా తిరిగి ఇచ్చేలా ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. సిరివెన్నెల పట్ల ఇంత ప్రేమానురాగాలు చూపించి, మా కుటుంబానికి అండగా నిలిచిన ఏపీ సీఎం జగన్‌కు మా కుటుంబమంతా కృతజ్ఞతలు తెలియజేస్తోంది" అని సాయి యోగేశ్వర్ తెలిపారు. ఈమేరకు సీఎం సహాయ నిధి నుంచి సిరివెన్నెల వైద్య ఖర్చులు చెల్లించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. సిరివెన్నెల కుటుంబానికి స్థలం కేటాయించాలని సీఎం ఆదేశించినట్టు అధికారులు వెల్లడించారు.


# తుఫాను పై సిద్ధంగా ఉండాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : తుఫాను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున అధికారులను ఆదేశించారు బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ హెచ్చరికల తో ఆయన బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశమందిరంలో పోలీస్ కమిషనర్ తో కలిసి ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తుఫాను ప్రభావం జిల్లా మీద ఉంటుందని, 3వ తేదీ నుండి 6 వ తేదీ వరకు తుఫాను ప్రభావం ఉంటుందన్నారు. రెవెన్యూ పోలీస్ అగ్నిమాపక వైద్య ఆరోగ్య ఇంజనీరింగ్ శాఖల తో పాటు అన్ని శాఖల అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. తుఫాను ముందస్తు, తీరందాటేటప్పుడు అనంతర సమయాలలో చేపట్టవలసిన చర్యలు గురించి సిద్ధం గా ఉండాలన్నారు. ఆర్ డి వో లు తాసిల్దార్ లు ఆయా డివిజన్లు మండలాల్లో ముందస్తు చర్యలపై సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. నౌకాదళ, అగ్నిమాపక, ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఇప్పటి నుండే తయారుగా ఉండాలన్నారు. వరి పంటకు సంబంధించి శాస్త్రవేత్తలు సూచించిన విధంగా రైతులందరికీ సమాచారం చేరవేయాలని వ్యవసాయ శాఖ జేడీ ని ఆదేశించారు. ఆర్ బి కె ల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం రైతులందరికీ అందించాలి అన్నారు. విశాఖ నగరంలో లోతట్టు ప్రాంతాలను పాత భవనాలు ఇల్లు లను గుర్తించాలని, సహాయక శిబిరాలు ఏర్పాటు ప్రారంభించలని జీవీఎంసీ కమిషనర్ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ముంపుకు గురయ్యే ప్రాంతాలలో ఆనకట్టల వద్ద ఎన్ డి ఆర్ ఎఫ్ దళాలను మొహరిం చాలన్నారు. తీరప్రాంతాల్లో సహాయ శిబిరాలను ఏర్పాటు చేయాలని, ఆహార పదార్థాలు మందులు త్రాగునీరు సిద్ధంగా ఉండాలన్నారు. గాలులకు చెట్లు కూడా అవకాశం ఉన్నందున అవసరమైన మర రంపాలను, జెసిబి లు వాహనాలు మానవ వనరులను సిద్ధంగా ఉంచాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యుత్తు రోడ్లను తక్షణ మరమ్మతులు చేపట్టేందుకు సిద్ధంగా సిబ్బందిని ఉండాలన్నారు ఆనకట్టల పరివాహక ప్రాంతంలో వర్షపాతం కు అనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇసుక బస్తాలను సిద్ధం చేసుకోవాల ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జిల్లా అంతటా అవసరమైన మందులు వైద్య సిబ్బందిని సిద్ధం చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు అదేవిధంగా గ్రామాలలో బ్లీచింగ్, తాగు నీటి ట్యాంకులు సిద్ధంగా ఉంచాలని జడ్పీ సీఈవో డీపీవో లను ప్రశ్నించారు. మత్స్యకారులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చి అప్రమత్తం చేయాలని మత్స్యశాఖ జరిగిన ఆదేశించారు.

పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా మాట్లాడుతూ చిన్న సంఘటన జరిగినా కంట్రోల్ రూమ్ లకు తెలియజేయాలన్నారు. జిల్లాలోని ఇతర యంత్రాంగాల తో పోలీస్ శాఖ సమన్వయంతో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎస్పి బి కృష్ణ రావు, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మిశ జాయింట్ కలెక్టర్లు ఎం. వేణుగోపాల్ రెడ్డి పి. అరుణ్ బాబు, డి ఆర్ వో శ్రీనివాస మూర్తి, వ్యవసాయ పశుసంవర్ధక విద్యుత్ అగ్నిమాపక నేవీ ఎన్ డి ఆర్ ఎఫ్ ఆర్ అండ్ బి పి ఆర్ ఆర్డబ్ల్యూఎస్ తదితర ఇంజనీరింగ్ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కె.కె రాజు



విశాఖ సిటీ (విజయభాను న్యూస్) : విశాఖ బీచ్ రోడ్ ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న ఇండియా స్కిల్స్ 2021 రీజినల్ కాంపిటీషన్ - సౌత్ ప్రోగ్రాంకు విచ్చేసిన రాష్ట్ర ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు మేకపాటి గౌతమ్ రెడ్డి ని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.

## ఎయిడ్స్ డే పై గీతం ఎన్ఎస్ఎస్ అవగాహన ర్యాలీ




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక రుషి కొండ పరిసర ప్రాంతంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్.కో-ఆర్డినేటర్ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 36.3 మిలియన్ల జనాభా ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్నారని, గత ఎడాది దాదాపు 7 లక్షల మంది ఎయిడ్ బారిన పడి మరణించారని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని అవగాహనతో వ్యవహరించడం ముఖ్యం అన్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలు పాటిస్తే రానున్న 10 సంవత్సరాలలో ఎయిడ్స్ మరణాలు తగ్గుముఖం పడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎయిడ్స్‌పై అవగాహన కలిగించే బ్యానర్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ర్యాలీని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇఇసిఈ విభాగం అధిపంతి బి.సెవిన్త్‌లేన్ లాంచనంగా ప్రారంభించారు.

# యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే రాష్ట్ర అభివృద్ధి

### - మాజీ జేడీ లక్ష్మీనారాయణ




మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 600 మంది, విశ్వవిద్యాలయాల్లో గెస్ట్ ఫ్యాకల్టీ గా పని చేస్తున్న వారు ఉద్యోగాలు లేక రోడ్డున పడ్డారు. వారిని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా నియమించి కొనసాగించాలని, గత 16 రోజుల నుండి ఏయు ప్రధాన ద్వారం వద్ద నిరసన దీక్షలు కొనసాగు తున్నాయి. ఇక్కడికి విచ్చేసిన మాజీ సిబిఐ జేడీ వి.వి లక్ష్మీనారాయణ కి మరియు ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంత్ కుమార్ కు ఏపీ బోధన పరిశోధన జేఏసి అధ్యక్షులు సురేష్ మీనన్ తదితరులు వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా మాజీ జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పూర్తిస్థాయిలో అందించిన అప్పుడే రాష్ట్ర అభివృద్ధి ఉంటుందని దీనికి ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. అదే విధముగా ఎయిడెడ్ చట్టాలను రద్దు చెయాలి అన్ని మెనన్ ఈ కార్యక్రమంలో సమయం హేమంత్ కుమార్, dr .ఎం సురేష్ మీనన్ ,బుద్ధా. కృష్ణా మోహన్ ,జగన్ మురారి,సిహెచ్ ప్రసాద్ రావు, కె.వి.రమణ, ఎం దాసు, డాక్టర్ వేణి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జాయ్ డు తదితరులు పాల్గొన్నారు

# ఎయిడ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఎయిడ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశమందిరంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమాలను జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నెహ్రు యువకేంద్ర, జిల్లా లీగల్ సర్వీసెస్, ధాత్రి పౌండేషన్, రెడ్ క్రాస్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జెసి ముఖ్య అతిథిగా హాజరైయారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా 15-49 సంవత్సరాల మధ్య వయస్సులకు ఎక్కువగా హెచ్ ఐ వి మహమ్మారి సోకుతోందని వీరందరిలో అవగాహన తీసుకు రావలసిన భాద్యత ఉందన్నారు. ప్రతి రెండు, మూడు నెలలకు ఒక సారి పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కళాజాత కార్యక్రమాల ద్వారా మరియు ట్రాన్స్ జెండర్స్ ప్రజలలోకి వెళ్లి ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పించి జిల్లాలో హెచ్ ఐ వి పాజిటివ్ శాతాన్ని తగ్గించడానికి కృషి చేయాలన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.తిరుపతి రావు మాట్లాడుతూ ఇది 33వ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమం అని విశాఖ జిల్లా రాష్ట్రంలో 6వ స్థానంలో ఉందని, గర్భిణీ స్త్రీలలో వ్యాధి తీవ్రత అధికంగా ఉందన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల కొరకు పలు సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, 1921 మందికి ఫించన్లను 375 మంది పిల్లలు ఐ.సి.పి.ఎస్ ద్వారా, 780 మంది వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్నారన్నారు. ఎ.పి.సాక్స్ ద్వారా అనుమతి పొందిన స్వచ్ఛంద సేవా సంస్థలు పని చేస్తున్నాయన్నారు. అంతకు ముందు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం నుండి పలు కళాశాలలు, నర్సింగ్ విద్యార్థిని, విద్యార్థులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ట్రాన్స్ జెండర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులు జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా లీగల్ అధారిటి సెక్రటరీ కె.కె.వి. బుల్లి కృష్ణ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పోస్టర్ రిలీజ్ చేసారు. పాజిటివ్ రోగులకు ఇమ్మాన్యుయేల్ సంస్థ కుట్టు మిషన్లను, పలు స్వచ్ఛంద సంస్థలు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.

# 14 వ వార్డులో వైఎస్ఆర్ క్రికెట్ కప్ బ్రోచర్ ఆవిష్కరణ

### - వార్డ్ కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో బ్రోచర్ ఆవిష్కరించిన విఎంఆర్‌డిఏ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకట్రావు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన రెడ్డి జన్మదినోత్సవం డిసెంబరు 21 పురస్కరించుకొని ఎం.పి. రాజ్యసభ వి. విజయసాయిరెడ్డి పర్యవేక్షణలో నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైయస్ఆర్ క్రికెట్ కప్ పోస్టర్‌ను గ్రేటర్ విశాఖ 14వ వార్డులో ఘనంగా ఆవిష్కరించారు. విశాఖపట్నం కాకినాడ పెట్రొలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ చైర్పర్సన్ చొక్కాకుల లక్ష్మి, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చొక్కాకుల వెంకటరావు మరియు జీవీఎంసి 14 వ వార్డు కార్పొరేటర్ కతారి అనిల్ కుమార్ రాజు కలిసి క్రికెట్ టోర్నమెంట్ పోస్టరును సీతమ్మధార చొక్కాకుల క్యాంపు కార్యలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రాజు చొక్కాకుల దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ పార్లమెంటరీ లీగల్ సెల్ అద్యక్షుడు కరణం కృష్ణ , వైస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ కార్యదర్శి నంబాల రాజేష్, సీనియర్ నాయకులు చొక్కాకుల రామకృష్ణ, దాసరి నాయుడు, తత్రా సతీష్ ,గోవింద తదితరులు పాల్గొన్నారు.



## మరింత బలపడిన అల్పపీడనం.. ఉత్తర కోస్తాంధ్ర, ఉభయగోదావరి జిల్లాలకు వర్ష సూచన

అమరావతి (విజయభాను న్యూస్) : అండమాన్ సముద్రం ఆ పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోందని వాతావరణశాఖ స్పష్టం చేసింది. రాగల 24 గంటల్లో అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. తదుపరి 24 గంటల్లో వాయుగుండం.. తుపానుగా బలపడుతుందని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. ఇది పశ్చిమ వాయువ్యదిశగా కదులతూ డిసెంబరు 4వ తేదీ నాటికి ఉత్తర కోస్తాంధ్ర-దక్షిణ ఒడిశాల మధ్య తీరాం దాటే అవకాశమున్నట్టు తెలియజేసింది. దీని ప్రభావంతో ఈనెల 3 నుంచి ఉత్తర కోస్తాంధ్ర, ఉభయగోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్టు వెల్లడించింది. కోస్తాంధ్ర తీరప్రాంతంలోని మత్స్యకారులు రాగల రెండు రోజులు చేపల వేటకు వెళ్లొద్దని సూచనలు జారీ చేసింది. పోర్టులకు కూడా అప్రమత్తత హెచ్చరికలు జారీ అయ్యాయి. ఉభయగోదావరి, ఉత్తర కోస్తాంధ్ర జిల్లాలకు చెందిన రైతులు పంటలు కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com